# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
5-10-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 195

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# కెసిఆర్ కోటలో!



## ఇక ఫామ్ హౌస్ లో సర్వే!

### తెలంగాణలో మరో సంచలనం

### ఇప్పటివరకు బయట సాగిన దర్యాప్తు

కెసిఆర్ ఫామ్ హౌస్ పై విచారణ మరింత లోతుగా సాగుతోంది. మొదటి దశకు సంబంధించి విచారణ తుది దశకు చేరుకుంది. ఇప్పటివరకు ఫామ్ హౌస్ బయట ప్రాంతాల్లోనూ, వెలుపల రెవెన్యూ యంత్రాంగం సర్వే చేసింది. రెండో దశలో భాగంగా ఫామ్ హౌస్ కాంపౌండ్ వాల్ దాటి సర్వే చేయాలని భావిస్తోంది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

అదే జరిగితే సంచలనాలు నమోదు కావడం ఖాయం. ఎర్రవల్లి ఫామ్ హౌస్ పరిధిలో సుమారు 388 ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్ భూములు కలిసిపోయాయంటూ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ చేసిన ప్రకటన ప్రకంపనలు రేపింది. సీఎం రేవంత్ ఆదేశాల

- మిగతా 3వ పేజీలో



# పట్టభద్రుల' అభ్యర్థులపై రాని స్పష్టత!

### ఒక నిర్ణయానికి రాలేకపోతున్న ప్రధాన రాజకీయ పార్టీలు

### కొత్త ఓటర్ల నమోదు పై ప్రభావం

### ఇలా అయితే వెనుకబాటు ఖాయం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందడి మొదలైంది. రెండు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి ఎన్నికల సంఘం ఓటర్ల నమోదు షెడ్యూల్ ప్రకటించింది. దీంతో రాష్ట్రంలో రాజకీయ ఆలోచన మొదలైంది. సాధారణ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల మాదిరిగా పట్టబద్రుల స్థానాలకు శాశ్వత ఓటర్ల జాబితా అందుబాటులో ఉండదు. ప్రతి ఎన్నికకు ముందు కొత్తగా ఓట్లు నమోదు చేసుకోవాల్సిందే.

గతంలో ఓటు ఉన్న సీనియర్లు సైతం తప్పనిసరిగా ఫామ్ 18 సమర్పించాల్సి ఉంటుంది. అక్టోబర్, నవంబర్ తొలివారం వరకు దరఖాస్తుల గడువు ఉంది. అయితే సాధారణంగా

- మిగతా2వ పేజీలో

# ఆస్తుల యుద్ధంలో ఎవరిది పై చేయి?!





### ఆధారాలతో సహా కేటీఆర్ ఆస్తులను బయటపెట్టిన సీఎం రేవంత్

### ఆత్మరక్షణలో గులాబీ పార్టీ

### ఎదురుదాడిలో సాహేతుకమైన ఆధారాలు లేక చేతులెత్తేసిన వైనం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం అధికార, ప్రతిపక్షం మధ్య గట్టి యుద్ధమే జరుగుతోంది. ముఖ్యంగా ఆస్తుల యుద్ధం భారత రాష్ట్ర సమితిని ఆత్మరక్షణలో పెట్టింది అని చెప్పక తప్పదు. కేటీఆర్ కుటుంబానికి హైటెక్ సిటీ, మాదాపూర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న స్టార్ హోటళ్లు, వాణిజ్య భవన సముదాయాలు, సర్వీస్ అపార్ట్మెంట్ల వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బహిర్గతం చేశారు.

2లో

# ఎందుకు భయం?..



- కాంగ్రెస్‌కు డీకే అరుణ సవాల్
- ఖైరతాబాద్ ఉపఎన్నికపై డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు
- ఉపఎన్నికను తప్పించుకునేందుకే పిటిషన్లు వేయిస్తున్నారని ఆరోపణ
- ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సవాల్
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేసిన బీజేపీ ఎంపీ

2లో

# విశాఖ మేయర్‌గా రాజు గారి కుమార్తె!

### రేసులో విష్ణుకుమార్ రాజు వారసురాలు

### మరోవైపు సీఎం రమేష్ సతీమణి పేరు

### ఎవరికి వారుగా ప్రయత్నాలు





3లో

# బిజెపిలో ఆ ముగ్గురు!



## ఖైరతాబాద్ టికెట్ కోసం పోటాపోటీ

### టికెట్ ఆశిస్తున్న కొంపెల్లి మాధవి లత

### సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా పోటీ

### మరోవైపు ఆశావహుడుగా చికోటి ప్రవీణ్

### చివరి అవకాశం అంటున్న చింతల రామచంద్రారెడ్డి

ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో అభ్యర్థిని బరిలో దించేందుకు భారతీయ జనతా పార్టీ గట్టి ప్రయత్నాల్లో ఉంది. ఈసారి బలమైన అభ్యర్థిని బరిలో దించాలని చూస్తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత..గత మూడు ఎన్నికల్లో చింతల రామచంద్రారెడ్డి ఇక్కడ నుంచి పోటీ చేశారు. ఒక్కసారి మాత్రమే గెలిచారు. అయితే ఈసారి చింతల రామచంద్రారెడ్డిని కాకుండా కొత్త అభ్యర్థిని బరిలోదించాలన్న డిమాండ్ వినిపిస్తోంది భారతీయ జనతా పార్టీలో. ఏడు పదుల వయసు దాటిన చింతల రామచంద్రారెడ్డిని కాకుండా.. కొత్త నాయకుడికి టికెట్ ఇస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఈ తరుణంలో గత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసిన మాధవి లత, మరోవైపు చీకోటి ప్రవీణ్ పేర్లు తెరపైకి వస్తున్నాయి.

**టికెట్ రేసులో మాధవి లత..**

సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి తరఫున హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేశారు కొంపెల్లి మాధవి లత. స్వచ్ఛంద సేవకురాలిగా ఆమెకు గుర్తింపు ఉంది. ఫైర్ బ్రాండ్ అన్న ముద్ర ఉంది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆమె ప్రచారం పలుమార్లు వివాదాస్పదం కూడా అయింది. అసదుద్దీన్ ఓవైసీ మీద పోటీ చేసిన ఆమె ఆ ఎన్నికల్లో ఏకంగా 3,23,894 ఓట్లు సాధించారు. అయితే ఈసారి ఖైరతాబాద్ నుంచి పోటీ చేయాలన్న ఆలోచనతో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో హిందువులు, తటస్థుల ఓట్లతో విజయం సాధించాలన్న ఆలోచన చేస్తున్నారు. నేరుగా అధిష్టానానికి ఆమె మొరపెట్టుకున్నట్లు తెలుస్తోంది. హై కమాండ్ సానుకూలంగా ఉన్నట్లు కూడా పొలిటికల్ వర్గాల్లో ప్రచారం ఉంది.

- మిగతా2వ పేజీలో

# బీఆర్ఎస్‌కు అగ్నిపరీక్ష!

- ఉద్యమ సమయంలో ఒంటి చేత్తో పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీల గెలుపు
- అధికార పార్టీకి ధీటుగా విజయాలు
- ఇప్పుడు ఆ పరిస్థితి లేదు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సన్నాహాలు మొదలయ్యాయి. అధికార పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించింది. కొత్త ఓటర్ల చేర్పుల్లో వారు చురుగ్గా పాల్గొంటున్నారు. కానీ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న భారత రాష్ట్ర సమితి మాత్రం ముందడుగు వేయలేకపోతోంది.

2లో

# తెలంగాణలో అమూల్ భారీ పెట్టుబడి..

- తూప్రాన్‌లో సాబర్ డెయిరీ ఆధునిక ప్రాసెసింగ్ కేంద్రానికి భూమిపూజ
- ప్లాంట్ ఏర్పాటుతో మహిళలు, యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కిషన్‌రెడ్డి వెల్లడి
- తెలంగాణలో 1,525 కొత్త సహకార సంఘాలు ఏర్పాటు చేయాలి: కిషన్‌రెడ్డి
- రూ.400 కోట్ల డెయిరీ ప్లాంట్‌కు పునాది.. 18 నెలల్లో పూర్తి
- పాడి రైతులు సహకార సంఘాలుగా ఏర్పడాలని కేంద్ర మంత్రి సూచన

# ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగుతోంది..



- ఫామ్-7 దరఖాస్తులపై ఓవైసీ సంచలన ఆరోపణలు
- ఫామ్-7 దరఖాస్తులపై ఓవైసీ డిమాండ్.. ఈసీకి కీలక సూచన
- ఎస్ఐఆర్‌లో ఫామ్-7 వినియోగంపై ఓవైసీ అభ్యంతరం
- ఓటు తొలగింపు కోరుతున్న దరఖాస్తుదారుల వివరాలు వెల్లడించాలని డిమాండ్
- చర్యలు లేకుంటే హైదరాబాద్‌లో భారీ నిరసనలు తప్పవని హెచ్చరిక



# ఎందుకు భయం?..

హైదరాబాద్, అక్టోబరు 4: ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నిక అంశం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వేడి పెంచింది. ఎన్నికలను ఎదుర్కొనే విషయంలో అధికార కాంగ్రెస్ వెనకడుగు వేస్తోందంటూ బీజేపీ ఎంపీ డీకే అరుణ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ చర్చకు దారితీశాయి. ప్రజల్లో తమకు బలమైన మద్దతు ఉందని చెబుతున్న కాంగ్రెస్ నేతలు.. ఉపఎన్నికను ఎదుర్కొనేందుకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీకే అరుణ మాట్లాడారు. ఖైరతాబాద్ ఉపఎన్నికలో ఓటమి తప్పదనే అంచనాతోనే ఎన్నిక ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ఎమ్మెల్యేల రాజీనామాలపై సవాల్: బీఆర్ఎస్ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి తీసుకెళ్లడాన్ని డీకే అరుణ తప్పుబట్టారు. ఒకప్పుడు పార్టీ మార్పిడులను వ్యతిరేకించిన కాంగ్రెస్.. ఇప్పుడు అధికారంలో ఉన్న సమయంలో ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను చేర్చుకుంటోందని విమర్శించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కూడా ఆమె ప్రశ్నలు సంధించారు. తాము ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నామో స్పష్టంగా చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పాలనపై విశ్వాసం ఉంటే ఫిరాయించిన ఎమ్మెల్యేలతో పదవులకు రాజీనామా చేయించి, తిరిగి ప్రజల తీర్పును కోరాలని సవాల్ విసిరారు. రెండు పార్టీలపై ఆరోపణలు: కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని డీకే అరుణ ఆరోపించారు. ఈ రెండు పార్టీల పాలన కారణంగా రాష్ట్రం అప్పుల భారంలో చిక్కుకుందని, అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడిందని విమర్శించారు. ఖైరతాబాద్‌లో గతంలో బీజేపీ విజయం సాధించిందని గుర్తు చేసిన ఆమె.. రానున్న రోజుల్లోనూ ఆ నియోజకవర్గంలో బీజేపీకి ప్రజల మద్దతు ఉంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

**కేంద్ర నిధులపై ప్రస్తావన:** తెలంగాణలో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి నిధులు అందిస్తోందని డీకే అరుణ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రం తెలంగాణకు సహకరిస్తోందని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించిన డీకే అరుణ.. ప్రజలు వాటిని గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో తగిన సమాధానం ఇస్తారని వ్యాఖ్యానించారు.

# ఆస్తుల యుద్ధంలో ఎవరిది పై చేయి?!



(మొదటి పేజీ తరువాయి)

ఇది ఒకరకంగా గులాబీ పార్టీకి షాకింగ్ కలిగించే విషయమే. రేవంత్ బయట పెట్టిన వివరాలన్నీ రికార్డుల్లో ఉండడంతో అవి మావి కావు అని ఖండించే అవకాశం లేదు. చివరకు మాకు హోటల్లు ఉన్నమాట వాస్తవమే.. వ్యాపారం చేయడం తప్పా అని కేటీఆర్ స్వయంగా మీడియా ముందు ఒప్పుకోవాల్సి రావడం ద్వారా.. కాంగ్రెస్ వేసిన ట్రాప్ లో గులాబీ పార్టీ చిక్కుకుందని అర్థమైంది.

**ప్రజల్లోకి బలంగా..**

గులాబీ పార్టీ అగ్రనేతలపై వచ్చిన ఆరోపణలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. దీంతో ఆ పార్టీ ఆత్మరక్షణలో పడింది. అందుకే రివర్స్ ఎటాక్ ప్రారంభించింది. కానీ అనుకున్న స్థాయిలో ఇది లేదు. రేవంత్ కుటుంబం పై రివర్స్‌లో వేలకోట్ల అవినీతి ఆరోపణలు గుప్పిస్తే సరిపోతుందన్న భ్రమలో గులాబీ పార్టీ అధికార ప్రతినిధులు హడావిడి చేశారు. అయితే ఒక్క విషయాన్ని గ్రహించాలి. కేటీఆర్ పై రేవంత్ ఏవేవో ఆరోపణలు చేయలేదు. రికార్డులు ఆధారంగానే చూసుకొని ఆరోపణలు చేశారు. దానికి పూర్తి విరుద్ధంగా గులాబీ పార్టీ మాత్రం ఎవరో వ్యాపారవేత్తలు, మహిళల పేర్లను తెరపైకి తెచ్చి వీరంతా రేవంత్ రెడ్డికి బినామీలు అంటూ చేస్తున్న ప్రచారానికి అంత ప్రాధాన్యత లభించడం లేదు..

**అనేక అంశాలను ముడి పెడుతూ..**

ప్రస్తుతం రేవంత్ కు ముడిపెట్టి అనేక రకాల ఆరోపణలు చేస్తోంది గులాబీ పార్టీ. ముఖ్యంగా మిడి కవర్ హాస్పిటల్స్ కొనుగోలు, విక్రయాల వ్యవహారాన్ని రేవంత్ కు ముడి పెట్టే ప్రయత్నం గులాబీ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. కానీ అనుకున్న స్థాయిలో దానిని ప్రదర్శించలేకపోయింది. మెడికవర్, సహృదయ సంస్థలు గత పదివేల టిఆర్ఎస్ హయాంలో హైదరాబాదులో విశేషంగా విస్తరించాయి.. కార్పొరేట్ స్థాయికి ఎదిగాయి. అంతర్జాతీయ స్థాయి కార్పొరేట్ కంపెనీలు తమ వాటాలు మార్చుకోవడం, హాస్పిటల్ చైన్లను విక్రయించడం వంటి సాధారణ వ్యాపార లావాదేవీలను.. రేవంత్ రెడ్డి బినామీ పెట్టుబడులుగా చిత్రీకరిస్తే ప్రజలు నమ్మడం కష్టం.

**విశ్వసనీయత ఉంటేనే..**

రాజకీయాల్లో పరస్పర ఆరోపణలు సహజం. కానీ అలా చేసే ఆరోపణలకు విశ్వసనీయత ఉండాలి. అలా ఉండాలంటే పక్కా ఆధారాలు తప్పనిసరి. కేటీఆర్ ఆస్తుల విషయంలో రేవంత్ రెడ్డి స్పష్టమైన వివరాలను ప్రజల ముందు ఉంచారు. రేవంత్ కుటుంబం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలో, గత రెండేళ్లలో అక్రమ సంపాదనకు నిర్దిష్టమైన ఆస్తుల వివరాలను గులాబీ పార్టీ చూపించలేకపోయింది. ఎవరికో చెందిన వ్యాపారాలను బినామీలుగా ముడి పెడుతూ కేవలం ప్రెస్ మీట్ లకే పరిమితం అయింది.



# సింగీతంకు కన్నీటి వీడ్కోలు..

### చెన్నైలో ముగిసిన అంత్యక్రియలు

- నిన్న కన్నుమూసిన సింగీతం శ్రీనివాసరావు
- నేడు చెన్నై నేసపాక్కం శ్మశానవాటికలో అంత్యక్రియలు
- అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర

సినీ యవనికపై ముగిసిన ఓ మహోన్నత అధ్యాయం

భారతీయ సినీ యవనికపై తనదైన ముద్ర వేసిన విలక్షణ దర్శకుడు, లెజెండరీ ఫిలింమేకర్ సింగీతం శ్రీనివాసరావు అంత్యక్రియలు ముగిశాయి. చెన్నైలో ఆదివారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు చెన్నైలోని నేసపాక్కం శ్మశానవాటికలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సినీ ప్రముఖుల అశ్రు నయనాల మధ్య పూర్తయ్యాయి. భారతీయ సినిమాకు దశాబ్దాల పాటు విశేష సేవలందించిన ఓ మహోన్నత అధ్యాయం ఆయన మరణంతో ముగిసినట్లయింది. వయోభారంతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సింగీతం శ్రీనివాసరావు (94), చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే.

# తెలంగాణలో అమూల్ భారీ పెట్టుబడి..



తెలంగాణ డెయిరీ రంగంలో భారీ పెట్టుబడికి రంగం సిద్ధమైంది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం బ్రహ్మణపల్లిలో అమూల్‌కు అనుబంధమైన సాబర్ డెయిరీ ప్లాంట్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన జరిగింది. సుమారు రూ.400 కోట్లతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టును 18 నెలల్లో పూర్తి చేయనున్నట్లు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి వెల్లడించారు.

ఈ కార్యక్రమానికి కిషన్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు, సంస్థ ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. అనంతరం రైతులతో నిర్వహించిన సమావేశంలో కిషన్‌రెడ్డి పాడి రంగ అభివృద్ధిపై మాట్లాడారు.

**శ్వేత విప్లవంలో రాష్ట్రం భాగస్వామ్యం కావాలి**

భారత్ ప్రపంచంలో అత్యధిక పాల ఉత్పత్తి చేసే దేశాల్లో ముందంజలో ఉందని కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో కూడా పాల ఉత్పత్తి, సేకరణ, ప్రాసెసింగ్ వ్యవస్థలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కొత్త ప్లాంట్ ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, మహిళలకు కూడా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తెలంగాణలో పెద్ద స్థాయి డెయిరీ పరిశ్రమ ఏర్పాటు కావడం సంతోషకరమని అన్నారు.

**రైతులే సహకార సంఘాలకు బలం**

గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంఘాల పాత్రను మరింత పెంచాలని కిషన్‌రెడ్డి సూచించారు. రైతులు సమూహాలుగా ఏర్పడి పాల సేకరణ, విక్రయాల్లో భాగస్వాములు కావాలని చెప్పారు. కేంద్రంలో ప్రత్యేకంగా సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం ద్వారా ఈ రంగానికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. దేశవ్యాప్తంగా పాడి సహకార వ్యవస్థను విస్తరించే కార్యక్రమంలో భాగంగా తెలంగాణకు 1,525 కొత్త సంఘాల లక్ష్యాన్ని నిర్దేశించినట్లు చెప్పారు.

**పరిశ్రమలకు సహకరిస్తాం**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందుతుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. విజయ డెయిరీపై రాష్ట్రంలోని అనేక మంది పాడి రైతులు ఆధారపడి ఉన్నారని పేర్కొన్నారు. అమూల్ సంస్థకు సుదీర్ఘ అనుభవం ఉందని, తూప్రాన్ ప్రాజెక్టు కూడా రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పాడి రైతులకు మద్దతు ధర పెంచిన విషయాన్ని ప్రస్తావించిన ఆయన.. వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయ మార్గాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

# ఓట్ల తొలగింపునకు కుట్ర జరుగుతోంది..

జరుగుతున్నాయని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకుని ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. ఒక వ్యక్తి పేరు ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని కోరుతూ ఫామ్-7 అందుతున్నప్పటికీ, ఆ అభ్యర్థన చేసిన వ్యక్తి వివరాలు అందుబాటులో ఉండటం లేదని ఓవైసీ పేర్కొన్నారు. దరఖాస్తులను స్వీకరించే ముందు వాటి వెనుక ఉన్న వ్యక్తుల గుర్తింపును నిర్ధారించాలని ఆయన సూచించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఓటర్ల పేర్ల తొలగింపునకు ఫామ్-7ను ఉపయోగిస్తున్నాయని ఓవైసీ ఆరోపించారు. ఈ అంశంపై అధికార యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే సమయంలో తెలంగాణ బీజేపీ ఆయన ఆరోపణలకు ఆధారాలు సమర్పించాలని, అవసరమైతే చట్టపరమైన మార్గాన్ని ఆశ్రయించాలని ప్రతిస్పందించింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే హైదరాబాద్‌లో భారీ స్థాయిలో ఉద్యమం చేపడతామని ఓవైసీ హెచ్చరించారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ స్థాయిని మించేలా నిరసనలు చేపట్టే పరిస్థితి వస్తుందని వ్యాఖ్యానించారు. ఫామ్-7 ద్వారా నిజమైన ఓటర్ల పేర్లు తొలగించే ప్రయత్నాలను ఎంఐఎం సహించబోదని తెలిపారు. ఇదిలా ఉండగా, ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓవైసీ గతంలోనూ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియను భవిష్యత్తులో ఎన్ఆర్సీ అమలుకు ఉపయోగించుకునే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయవద్దని, ఓటు హక్కుకు సంబంధించిన వివరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# బీఆర్ఎస్‌కు అగ్నిపరీక్ష!



ఒకప్పుడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం పతాక స్థాయిలో ఉన్నప్పుడు పట్టభద్రులతోపాటు టీచర్ల ఎమ్మెల్సీ కోటాలోను విజయకేతనం ఎగురవేసిన ట్రాక్ రికార్డ్ ఆ పార్టీ సొంతం. అప్పట్లో అధికార పార్టీలను మట్టికరిపించి ఏకపక్షంగా గెలుచుకునేది. మేధావులు, ఉద్యోగులు, విద్యావంతులు ఆనాడు ఉద్యమ సారథి కెసిఆర్ వెంట నిలిచారు. కానీ అధికారం కోల్పోయిన నేటి రాజకీయ ముఖచిత్రంలో ఆ పరిస్థితి తలకిందులైంది. పట్టభద్రుల స్థానాల్లో ఇప్పుడు పోటీ చేసి గెలవడం అనేది ఆ పార్టీకి అత్యంత కీలకం. కనీసం ఉనికి చాటుకోకుంటే ప్రమాదకరమే.

**సరైన అభ్యర్థులు లేక..**

ఈ రెండు పట్టబద్రుల నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక గులాబీ పార్టీ నాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారింది. గతంలో ఇదే పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహించిన వరంగల్- ఖమ్మం- నల్గొండ స్థానంలో ఉప ఎన్నికల ఫలితాల చేదు అనుభవం తర్వాత పరిస్థితులు మరింత క్లిష్టంగా మారాయి. బిజెపి నుంచి గులాబీ పార్టీలో చేరిన రాకేష్ రెడ్డి టికెట్ రేసులో ముందంజలో ఉన్నారు. కానీ వరంగల్ ప్రాంతానికి చెందిన అసలైన ఉద్యమకారులు ఈసారి తమకు అవకాశం ఇవ్వాలని పట్టుబడుతున్నారు. ఉద్యమ మూలాలను పక్కనపెట్టి ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తే క్షేత్రస్థాయి క్యాడర్ సహకరించే అవకాశం లేదు. మరోవైపు ఆర్థికంగా స్థితిమంతులకు టిక్కెట్ ఇవ్వాలని ఒత్తిడి కూడా పెరుగుతుంది.

**అక్కడ అగమ్య గోచరం..**

మరోవైపు హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్నగర్ స్థానం పరిస్థితి మరింత అగమ్య గోచరంగా ఉంది. ఇక్కడ అత్యంత విద్యావంతులు, ఐటీ ఉద్యోగులు, గ్రాడ్యుయేట్లు లక్షల్లో ఉండే ఈ నియోజకవర్గంలో ఎవరిని బరిలోకి దించాలని విషయంలో నాయకత్వానికి కనీస స్పష్టత రావడం లేదు. కాంగ్రెస్తో పాటు బిజెపికి సంస్థాగత నెట్వర్క్ ఉంది. అందుకే ఈ సమయంలో చరిష్మ ఉన్న నాయకుడిని వెతకడం గులాబీ పార్టీ నాయకత్వానికి అసాధ్యంగా మారింది. గతంలో సురభి వాణీ దేవిని రంగంలోకి దించి పీవీ నరసింహారావు సెంటిమెంటు తో నెట్టుకొచ్చారు. ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు. కచ్చితంగా ఇది గులాబీ పార్టీ నాయకత్వానికి ఒక సవాల్ లాంటిది.

# పట్టభద్రుల' అభ్యర్థులపై రాని స్పష్టత!



రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించిన తర్వాత.. కొత్త ఓట్ల చేరిక, పాత ఓట్లకు సంబంధించి ఫారం సమర్పణ చురుగ్గా సాగుతుంది. కానీ ఇంతవరకు రాజకీయ పార్టీలు అధికారికంగా తమ అభ్యర్థులను ప్రకటించలేదు.

**ఈ ఎన్నికలే ప్రత్యేకం..**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు అత్యంత ప్రత్యేకం. ఈ ఎన్నికల్లో అసలైన విజయ రహస్యం పోలింగ్ రోజున కాకుండా.. ఈ ఓటర్ల నమోదు రూపంలోనే ఉంటుంది. ఎవరికి టికెట్ వస్తుందో తెలిస్తేనే ఆ అభ్యర్థి తన సొంత నెట్వర్క్, అంగ బలం, అర్థ బలాన్ని ఉపయోగించి జిల్లాల వారీగా డిగ్రీ పూర్తి చేసిన యువతను, ఉద్యోగులను గుర్తించి లక్షలాదిగా ఫారాలు నింపిస్తారు. కానీ పార్టీల అధిష్టానాలు అభ్యర్థుల పేర్లను ఖరారు చేయకుండా కాలయాపన చేస్తున్నాయి. దీంతో ఆశావహుల్లో ఒక రకమైన టెన్షన్ నెలకొంది. అభ్యర్థుల ఎంపిక ఆలస్యం అయితే కొత్త ఓట్ల చేరికపై ప్రభావం చూపే ఛాన్స్ ఉంది. ఇలానే జాప్యం జరిగితే స్వతంత్ర అభ్యర్థులు ఈ ఓటు నమోదు ప్రక్రియను చాప కింద నీరుల ముందుకు తీసుకెళ్తారు. ప్రధాన రాజకీయ పార్టీల శ్రేణుల్లో కూడా ఇదే భయం కనిపిస్తుంది.

**మూడు పార్టీలకు కష్టమే..**

ఈ రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి త్రిముఖ పోటీ ఖాయం. అధికార పార్టీగా కాంగ్రెస్, మరోసారి పుంజుకోవాలనుకుంటున్న బిఆర్ఎస్, అధికారంలోకి రావాలనుకుంటున్న బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం ఖాయం. అయితే ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులను ఖరారు చేయడంలో ఆలస్యం చేస్తున్నాయి. ఇది కచ్చితంగా నష్టం చేకూర్చే అంశం అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాజకీయ పార్టీలు ఇంకా టికెట్ల పంచాయితీల్లోనే కాలం గడిపితే.. క్షేత్రస్థాయిలో ఓట్ల నమోదులో వెనుకబడిపోవడం ఖాయం.

# బిజెపిలో ఆ ముగ్గురు!

(మొదటి పేజీ తరువాయి)



**ఈడీ కేసులతో బీజేపీలో చేరి..**

ఇంకోవైపు చికోటి ప్రవీణ్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. క్యాసినోలు, జూదం వ్యాపారాల నిర్వహణలో ఫెమా ఉల్లంఘనలకు పాల్పడ్డారని ఈడి దాడులు ఎదుర్కొన్నారు ప్రవీణ్ కుమార్. ఆ తరువాత బిజెపిలో చేరారు. పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుండి పోటీ చేసేందుకు ఆయన గట్టి ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. కొంతమంది పెద్దల ద్వారా ఆ ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం.



**చింతల రామచంద్రారెడ్డి సైతం..**

అయితే తనకు ఇది చివరి అవకాశం అని.. టిక్కెట్ ఇవ్వాలని చింతల రామచంద్రారెడ్డి కోరుతూ వచ్చారు. తొలిసారిగా 2009 ఎన్నికల్లో పోటీ చేసి మూడో స్థానానికి పరిమితం అయ్యారు రామచంద్రారెడ్డి. ఆ ఎన్నికల్లో 16 వేల ఓట్లు సాధించారు. 2014 ఎన్నికల్లో 53,102 ఓట్లు సాధించి దానం నాగేందర్ పై విజయం సాధించారు. అయితే 2018 ఎన్నికల్లో 34,666 ఓట్లకు, 2023 ఎన్నికల్లో 38,094 ఓట్లకు పరిమితం అయ్యారు. అందుకే ఈసారి చింతల రామచంద్రారెడ్డి స్థానంలో కొత్తవారిని బరిలో దించి ఓటర్లను ఆకట్టుకోవాలని బిజెపి భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చూడాలి చివరకు ఏం జరుగుతుందో.

క్రైమ్ మిర్రర్
తెలంగాణ
సోమవారం
5-10-2026




# కెసిఆర్ కోటలో!

(మొదటి పేజీ తరువాయి)

మేరకు రెవెన్యూ యంత్రాంగం రంగంలోకి దిగింది. జిల్లా అదనపు కలెక్టర్, గజ్వేల్ ఆర్డీవో, సర్వే ల్యాండ్ రికార్డ్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ప్రత్యేక అధికారుల బృందాలు.. క్షేత్రస్థాయి పరిశీలనను ముమ్మరం చేశాయి. పరిసర ప్రాంతాల్లో మొదటి దశ సర్వేను దాదాపు పూర్తి చేశాయి.

**సీఎం ఆదేశాలతో..**

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారుల బృందం రంగంలోకి దిగింది. సర్వే నంబర్ 325 పరిధిలోని ఎర్రవల్లి, శివారు వెంకటాపూర్, వరద రాజ్ పూర్ సరిహద్దుల్లోని భూములను అధికారులు ప్రధానంగా పరిశీలించారు. ఇందులో ప్రభుత్వ భూమి ఎంత? అసైన్డ్ భూమి ఎంత? పట్టా భూమి ఎంత? అనే లెక్కలను తేల్చేందుకు పాత రికార్డులు, తహసిల్దార్ కార్యాలయంలో ఫైళ్లను బయటకు తీశారు. క్షేత్రస్థాయిలో వాస్తవ సరిహద్దులను గుర్తించడానికి రెవెన్యూ సిబ్బంది కేవలం పాత రికార్డులకే పరిమితం కాలేదు. రోవర్లు, డ్రోన్లు, పాత సాటిలైట్ మ్యాప్ లను ఉపయోగించి గూగుల్ ఎర్త్ ఆధారంగా భూమి స్వరూపం గతంలో ఎలా ఉంది? ఇప్పుడు ఎలా మారిందనే అంశాలపై సాంకేతిక నిర్ధారణ కూడా చేసుకుంటున్నారు.





**కాంపౌండ్ వాల్ దాటి..**

ప్రస్తుతం ఫామ్ హౌస్ బయట, పరిసరాల్లో ప్రభుత్వ భూములు, సరిహద్దు ల గుర్తింపు మాత్రమే పూర్తి చేశారు తప్ప.. నేరుగా కెసిఆర్ ఫామ్ హౌస్ కాంపౌండ్ లోపలికి వెళ్లి సర్వే చేయలేదు. తొలి దశలో సేకరించిన ప్రాథమిక వివరాలు, సరిహద్దు కొలతలతో కూడిన నివేదికను అధికారులు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించారు. సర్వే నంబర్ 325 పరిధిలోని ప్రభుత్వ భూమి హద్దులు, ఫామ్ హౌస్ ప్రహరీ లోపలికి విస్తరించి ఉన్నాయా? లేదా? అన్నది తేల్చేందుకు రెండో దశలో నేరుగా ఫామ్ హౌస్ లోకి ప్రవేశించి సర్వే చేయనున్నారు.



# ఆమనగల్లులో ఘనంగా గ్యార్మి షరీఫ్ వేడుకలు

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు.. పట్టణంలో భారీ ఊరేగింపు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు పట్టణంలోని పీర్ల మసీదు కాలనీలో ఉన్న మహబూబ్ సుభాని దర్గా వద్ద ఆదివారం గ్యార్మి షరీఫ్ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అంజుమనే గులామే ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మహబూబ్ సుభాని దర్గా వద్ద నుంచి జెండాతో పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దర్గాలో జెండాను ప్రతిష్ఠించి మంజర్ హుసేన్ ఆధ్వర్యంలో సలాం, దువా తదితర ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో, సుఖశాంతులతో జీవించాలని ప్రార్థించారు. అంజుమనే గులామే ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో వేడుకలకు హాజరైన ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మైనార్టీ సోదరులు మహమ్మద్ మాసూమ్, జబ్బార్, సయ్యద్ ఖలీల్, నయీం, బురాన్, అఫ్జల్, మజీద్ ఖురేషి, అలీమ్, అప్సర్, హఫీజ్, అంజుమనే గులామే ముస్తఫా కమిటీ సభ్యులు అక్రమ్ బేగ్, బాబా, అజర్, అంజాత్, అక్షీర్, అబ్బాస్, అహ్మద్, గౌస్, అక్బర్, అస్లాం, సమీర్, ఖలీల్, రౌషద్, రావుఫ్, పాషా, ముధసిర్, ముజమ్మిల్, ఆబేద్, ముబాషిర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**మంచిర్యాల అక్టోబర్ 4 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం దండేపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, 250 గజాల ఇంటి స్థలం, ఇల్లు నిర్మాణానికి రూ.15 లక్షల సాయం అందించాలని కోరారు. ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఉచిత బస్సు ప్రయాణం, రూ.20 లక్షల ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. రూ.10 వేల కోట్లతో ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల హామీలను డిసెంబరు 9లోగా అమలు చేయకుంటే దశలవారీగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు రామిడి కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని, ప్రస్తుత ప్రభుత్వమైనా న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో గోమతి రాజయ్య, కత్తెర వల్ల రమేష్, కోల శ్రీనివాస్, ఠాకూర్ సుశీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ మేయర్‌గా రాజు గారి కుమార్తె!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, విశాఖపట్నం:** ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం అవుతోంది. హైకోర్టు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. త్వరలో నోటిఫికేషన్ కూడా జారీకి కసరత్తు ప్రారంభం అయింది. ఈ తరుణంలో ఆశావహుల్లో సందడి మొదలైంది. ఎవరికివారుగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. మరోవైపు కూటమి లో సీట్ల సర్దుబాటు ప్రక్రియ సైతం ప్రారంభం అయింది. ఈ పరిస్థితుల్లో అందరి దృష్టి మహా విశాఖ నగరం పై పడింది. అయితే అక్కడ మేయర్ పదవి ఏ పార్టీకి దక్కుతుంది అనే చర్చ బలంగా నడుస్తోంది. కూటమిలోని మూడు పార్టీలు ఇక్కడ మేయర్ సీటును ఆశిస్తున్నాయి. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ విశాఖ మేయర్ పదవి పై కన్నేసినట్లు పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం ఉంది. ఆ పార్టీ నుంచి చాలామంది ఆశావహులు ఆశలు పెట్టుకున్నారు.

**రాష్ట్రంలోనే అత్యంత పెద్దది..**

రాష్ట్రంలో 12 నగరపాలక సంస్థలు ఉన్నాయి. విశాఖ మహానగరం అందులో పెద్దది. దాదాపు 150 డివిజన్లకు విస్తరించి ఉంది. 7,8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉంది. దాదాపు 5 వేల కోట్ల వార్షిక బడ్జెట్ కలిగి ఉంది. పైగా క్యాబినెట్ హోదా తో కూడిన పదవి. అందుకే మూడు పార్టీల లో ఆశావహులు ఎక్కువగా ఉన్నారు. అయితే కూటమిలో ఏ పార్టీకి ఇక్కడ మేయర్ పదవి దక్కుతుంది అనేది తెలియాలి. కానీ బిజెపి మాత్రం మేయర్ పదవి పై కన్నేసినట్లు ప్రచారం నడుస్తోంది. ఎందుకంటే విశాఖలో నార్త్ ఇండియన్స్ ఎక్కువ. ఆపై బిజెపికి ఎంతో కొంత పట్టు ఉన్న నగరం కావడంతో.. భారతీయ జనతా పార్టీ పొత్తులో భాగంగా విశాఖ మేయర్ పదవి అడుగుతుందన్న టాక్ పొలిటికల్ వర్గాల్లో వినిపిస్తోంది.

**చాలామంది ఆశావహులు..**

ప్రస్తుతం బిజెపి నుంచి సీఎం రమేష్ సతీమణి కూడా రేసులో ఉన్నట్లు టాక్ నడుస్తోంది. అనకాపల్లి ఎంపీగా ఉన్నారు సీఎం రమేష్. ఉత్తరాంధ్రలో కీలక నేతగా మారిపోయారు. అందుకే ఈసారి విశాఖ మేయర్ గా తన భార్య కోసం ఆయన గట్టి ప్రయత్నాలు ఉన్నారు. ఇంకోవైపు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కూడా ఆశలు పెట్టుకున్నారు. ఆయన కుమార్తె దీపికా శ్యామలను బరిలో దించేందుకు గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. మంత్రి పదవి ఆశించారు విష్ణుకుమార్ రాజు. కానీ దక్కలేదు. వివిధ సమీకరణల్లో భాగంగా. అందుకే ఇప్పుడు తన కుమార్తెకు మేయర్ పదవి కావాలని కోరుతున్నారు. ఉత్తర నియోజకవర్గం లో క్రియాశీలకంగా ఉన్నారు దీపిక శ్యామల. అందుకే ఈసారి ఆమెకు పదవి ఖాయమన్న ప్రచారం నడుస్తోంది. పైగా విష్ణుకుమార్ రాజు కూటమిలోని మూడు పార్టీలకు సన్నిహితులు. అందుకే ఆయన ప్రయత్నం కొంతవరకు వర్క్ అయ్యే అవకాశం ఉందని ప్రచారం నడుస్తోంది. చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

# అల్మాస్‌గూడలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ 57వ డివిజన్ అల్మాస్‌గూడలో అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి సులభంగా చేరడం ఎంతో ముఖ్యమైన విషయమని, ఈ నేపథ్యంలో ప్రజలకు అవసరమైన సంక్షేమ సేవలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి నిరంతరం ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తున్నామని, స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్‌తో పాటు ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉంటుందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ సేవలు అందేలా కృషి చేయడం ద్వారా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఏఐసీసీ -విచార్ విభాగ్ కో--ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బంగారు సత్యనారాయణ, నవారు మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజు యాదవ్, శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలకు అడుగు..

## ఏపీలో 3 లక్షల ఇళ్లకు చంద్రబాబు, శివరాజ్ సింగ్ భూమిపూజ

**ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్రంలో 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం**

**బుర్రిపాలెంలో 3డి టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణానికి పైలట్ ప్రాజెక్టు**

**మరో 6 లక్షల ఇళ్లకు త్వరలో కేంద్రం నుంచి మంజూరు చేస్తామని శివరాజ్ సింగ్ హామీ**

పెమ్మసాని పొలిటికల్ హీరోగా, నాదెండ్లను సమర్థవంతమైన మంత్రిగా చంద్రబాబు ప్రశంస

అమరావతి, అక్టోబరు 4: ఒక వైపు పేద కుటుంబాలకు సొంతింటి భరోసా.. మరోవైపు ఇళ్ల నిర్మాణంలో సరికొత్త సాంకేతికత. ఈ రెండింటినీ కలిపి ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణానికి కొత్త దిశ చూపించే ప్రయత్నం మొదలైంది. గుంటూరు జిల్లా బుర్రిపాలెం వేదికగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ గృహ నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. సీఎం చంద్రబాబు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కలిసి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. సాధారణ పద్ధతికి భిన్నంగా ఇళ్ల నిర్మాణంలో 3డి కాంక్రీట్ ప్రింటింగ్ విధానాన్ని ప్రయోగాత్మకంగా ఉపయోగిస్తున్నారు. బుర్రిపాలెం, ఓబులనాయుడుపాలెంలో రూ.14 కోట్లతో 117 ఇళ్లను నిర్మించే ప్రాజెక్టును చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వం, CSIR-CBRI కలిసి పనిచేస్తున్నాయి. సీఎం చంద్రబాబు వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రయోగాత్మకంగా 170 ఇళ్లను ఈ సాంకేతికతతో నిర్మించే లక్ష్యంపైనా దృష్టి పెట్టారు.

**9 లక్షల ఇళ్ల దిశగా..**

రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందించాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం ప్రకటించింది. చంద్రబాబు అడిగిన వెంటనే 3 లక్షల ఇళ్లను మంజూరు చేశారని శివరాజ్ సింగ్ చౌహాన్ సహకారాన్ని సీఎం ప్రస్తావించారు. రానున్న మూడు, నాలుగు నెలల్లో మరో 3 లక్షలు, వచ్చే ఏడాది ఇంకో 3 లక్షల ఇళ్లు మంజూరు చేసే హామీ లభించిందని తెలిపారు. దీంతో మొత్తం 9 లక్షల ఇళ్ల లక్ష్యాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లనుంది.

**మూడు నెలల్లోనే ఇల్లు?**

3డి ప్రింటింగ్ విధానంతో నిర్మించే ఇళ్లకు తక్కువ సమయంలోనే నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉందని సీఎం తెలిపారు. బయట ఉష్ణోగ్రతతో పోలిస్తే ఇంట్లో సుమారు 8 డిగ్రీల వరకు తక్కువ ఉష్ణోగ్రత ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపినట్లు వివరించారు. వర్షం, తేమ, లీకేజీల సమస్యలు తగ్గడంతో పాటు సుమారు మూడు నెలల్లో నిర్మాణం పూర్తి చేయవచ్చని చెప్పారు. ప్రయోగం సక్సెస్ అయితే మరో 5 వేల ఇళ్లను ఇదే విధానంలో నిర్మించే ఆలోచన ఉందన్నారు.

# బొలెరో వాహనం ఢీకొని వృద్ధుడు మృతి...



**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** బొలెరో వాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది ఎస్సై సురేష్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం మాదాపూర్ పరిధిలోని పర్వత్‌నగర్ ఫిష్ మార్కెట్ వెనుక ఉన్న శ్రీ వెంకట రమణాంజనేయ నర్సరీలో శనివారం జరిగిన ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు మృతుడు కోల సూగురయ్య (65). ఆయన కుమారుడు కోల రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉదయం సుమారు 11:50 గంటలకు సూగురయ్య నర్సరీలోని ఖాళీ ప్రదేశంలో మూత్ర విసర్జనకు వెళ్లి తిరిగి వస్తుండగా, నర్సరీకి చెందిన బొలెరో వాహనం నెం. ఏపీ07 టీయూ 0998 ను డ్రైవర్ అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా రివర్స్ తీసుకుంటూ ఢీకొట్టి కొంతదూరం ఈడ్చుకెళ్లాడు. తీవ్ర గాయాలైన సూగురయ్యను శ్రావణి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మధ్యాహ్నం 2:10 గంటలకు మృతి చెందాడు. ఈ ఘటనపై బీహార్‌కు చెందిన డ్రైవర్ చోటు కుమార్ (20) మరియు నర్సరీ యజమాని మల్లికార్జున్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సురేష్ కుమార్ తెలిపారు.

GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# హయత్‌నగర్ లేబర్ అడ్డా తరలింపునకు నిర్ణయం

## కాలనీవాసుల ఇబ్బందులకు పరిష్కారం చూపుతామన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



**ఎల్బీనగర్ అక్టోబర్ 04 (క్రైమ్ మిర్రర్):** ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని లేబర్ అడ్డా వద్ద స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి స్పందించారు. ఆదివారం లేబర్ అడ్డాను సందర్శించిన ఆయన అక్కడి కార్మికులు, చుట్టువక్కల కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

**లేబర్ అడ్డాతో ఇబ్బందులు**

చుట్టుపక్కల కాలనీవాసులు మాట్లాడుతూ లేబర్ అడ్డా కారణంగా ప్రతిరోజూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డుపై మూత్రవిసర్జనచేయడం, పేకాట ఆడటం, రోడ్డు పక్కనే పడుకోవడం వంటి కారణాలతో మహిళలు, ఇతర స్థానికులు కాలనీల్లోకి రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. లేబర్ అడ్డాను మరోచోటుకు తరలించాలని కోరారు.

**కార్మికులకు సౌకర్యాలు కల్పిస్తాం**

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగాఇదే ప్రాంతంలో కార్మికులు జీవనోపాధి పొందుతున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా, అదే సమయంలో స్థానిక కాలనీవాసులకు సమస్యలులేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. రేడియో స్టేషన్ సమీపంలోని ఫుట్‌పాత్ ప్రాంతంలో కార్మికుల కోసం మూత్రశాలలు, మంచినీటి సౌకర్యం, విశ్రాంతి తీసుకునేందుకు షెడ్డు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రతిపాదనకు కార్మికులు అంగీకారం తెలిపారు.

**ట్రాఫిక్ పోలీసులకు సూచనలు**

లేబర్ అడ్డా మార్పు, కార్మికుల రాకపోకల నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్మికుల ఉపాధికి ఆటంకం కలగకుండా, స్థానికులకు అసౌకర్యం లేకుండా సమన్వయంతో వ్యవహరించాలని కోరారు.

**కాలనీవాసుల హర్షం**

లేబర్ అడ్డాను ప్రక్కకు తరలించేందుకు నిర్ణయం తీసుకోవడంతో చుట్టుపక్కల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యకు పరిష్కారం చూపేందుకు చర్యలు చేపట్టడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, గుత్త లక్ష్మారెడ్డి, దీపావళి శ్రీకాంత్‌తో పాటు చుట్టుపక్కల కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.



## వెల్దండ మోడల్ స్కూల్‌లో మార్షల్ ఆర్ట్స్ పోటీలు

**ఆత్మరక్షణతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయి: సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో అండర్-14, అండర్-16 విభాగాల్లో మార్షల్ ఆర్ట్స్ పోటీలు ఆదివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. పోటీలను గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలు ఎంతో అవసరమన్నారు. మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఆపద సమయాల్లో తమను తాము రక్షించుకోవడంతో పాటు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ధైర్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, క్రీడాకారులను సర్పంచ్ అభినందించారు. కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ మాస్టర్లు చందు, జంగిలి వంశీకిషోర్, సింధు, పీఈటీలు జాన్, మమత, వార్డు సభ్యులు వెంకటేష్, శ్రీను, తిరుపతిరెడ్డి, రషీద్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ గర్జనకు తరలిన 127, 128 డివిజన్ల కాంగ్రెస్ శ్రేణులు

**బీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం ఐక్య పోరాటం చేయాలని పిలుపు**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్‌లో నిర్వహించిన ఓబీసీ గర్జన కార్యక్రమానికి 127, 128 డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. బీసీల హక్కులు, సామాజిక న్యాయం, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై తమ గళాన్ని వినిపించేందుకు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సభలో పాల్గొన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. సమాజంలో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం, సమాన అవకాశాలు దక్కేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. బీసీ వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెక్నంపూర్ డివిజన్ అధ్యక్షులు జితేందర్ మెరుగు, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, ఏ బ్లాక్ అధ్యక్షురాలు ఇందిర, నెక్నంపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రావణ్, మణికొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ పాల్గొన్నారు. అలాగే రాజు, రవికాంత్, రమేష్, షేక్ హాజీ, ప్రవీణ్ కుమార్, శివ రెడ్డి, రాములు, విఠల్ రెడ్డి, ప్రదీప్, మాధవి, రాము, శ్రీకాంత్, శ్రీనివాస్, రమాదేవి, నరేందర్, ధనరాజ్, ఇమ్రాన్, మారుతి, కార్తీక్ రెడ్డి, కమలాకర్, గణేష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సభలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్స్ గడువు అక్టోబర్ 13 వరకు పొడిగింపు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026-27 విద్యా సంవత్సరానికి బిఏ, బికాం, బిఎస్సీ, ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, బిఎల్ ఐసి, ఎంఎల్ ఐసి డిప్లొమా అడ్మిషన్ల గడువును అక్టోబర్ 13 వరకు పొడిగిస్తున్నట్లు విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ (ఎల్ఎస్ఎస్‌బి) డా. వై.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ యూనివర్సిటీలో కొత్త పిజీ కోర్సులు ఎంఏ (ఎడ్యుకేషన్), ఎంఏ ఎడ్యుకేషన్ ( స్కూల్ అడ్మినిస్ట్రేషన్), ఎంఎస్ డబ్ల్యూ (మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్), ఎమ్మెస్సీ జాగ్రఫీ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ ,ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్, ఎమ్మెస్సీ డేటా సైన్స్ కోర్సులు ప్రవేశపెటుతున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ విద్యా సంవత్సరంలో డిగ్రీ, పిజీ ఆన్ లైన్ కోర్సులు బీకాం తెలుగు మీడియం, బీకాం ఇగ్లీష్ మీడియం, ఎంఏ తెలుగు, ఎంకామ్, ఎంబిఏ కోర్సులకు ఆన్ లైన్ లో అడ్మిషన్లు పొందవచ్చాన్నారు. మరిన్ని వివరాలకోసం వర్సిటీ వెబ్ సైట్ www.braouonline.in ఓపెన్ చేసి లాగిన్ అయి దరఖాస్తు చేసుకున్న తరువాత ఎంచుకున్న స్టడీ సెంటర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

## తరాలు మారినా.. యుగాలు గడిచినా ఇంద్రన్న చిరస్మరణీయం

**కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో ఘన నివాళులు**





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రజల కోసం పుట్టిన నాయకుడిగా, పేద ప్రజలకు అండగా నిలిచిన పోరాట యోధుడిగా పేరుగాంచిన దివంగత నేత, మాజీ మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి 72వ జయంతి సందర్భంగా కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఘన నివాళులు అర్పించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ఇంద్రారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు కౌకుంట్లలోని ఆయన ఘాట్ వద్ద పుష్పగుచ్ఛం సమర్పించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఇంద్రన్న అభిమానులతో కలిసి ఎస్. వెంకటేష్ ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇంద్రారెడ్డి జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కౌకుంట్లలోని ఆయన ఘాట్ వద్దకు చేరుకుని సమాధికి పుష్పగుచ్ఛం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ తరాలు మారినా.. యుగాలు గడిచినా ఇంద్రన్న ఎన్నటికీ మరువలే. ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన మరపురాని ప్రజానేత స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి అని కొనియాడారు. పేద ప్రజలకు అండగా నిలిచి అనేక సేవలు అందించిన ఇంద్రారెడ్డి ప్రజల కోసం నిరంతరం పోరాడారని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలినాళ్లలోనే జై తెలంగాణ నినాదంతో ప్రజల ఆకాంక్షలకు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చూపిన చొరవ ఎప్పటికీ మరువలేనివని అన్నారు. ఇంద్రన్న చూపిన మార్గమే మాకు ప్రేరణ. ప్రజల సమస్యలపై ఆయన చూపిన కర్తవ్యబద్ధతను కొనసాగించడం మా బాధ్యతగా భావిస్తున్నాం. ప్రజల కోసం ఆయన చేసిన సేవలను ఎల్లప్పుడూ స్మరించుకుంటాం అని వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ ఇన్‌చార్జి కొలన్ సుభాష్‌రెడ్డి, సీనియర్ నాయకులు డి. రమేష్ ముదిరాజ్, జె. చిత్తారి, కొత్త రాజశేఖర్‌రెడ్డి, పచ్చ శ్రీనివాస్, జీవన్‌దాస్, డాక్టర్ సాబ్, పోరెడ్డి ధర్మారెడ్డి, కె. దయానంద్, ఎ. సూర్యం, నోముల రాము యాదవ్, సదాల వెంకట్‌రెడ్డి, ఉస్కెమూరి నిరంజన్ నేత, మైసిరెడ్డి, రావుల జంగయ్య, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, ఎం. నరేష్ యాదవ్, అరుణారెడ్డి, ఏర్వసరిత మహేష్ నేత, బద్దం శ్రీకాంత్‌రెడ్డి, నవీన్‌కుమార్, సునీల్‌కుమార్, సదాల శ్రీనివాస్‌రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, ఇంద్రన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ భారీ బహిరంగ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్ డివిజన్ల నుంచి భారీగా తరలివెళ్లిన నాయకులు**





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బీసీ కుల గణన డిమాండ్‌తో నిర్వహించిన భారీ బహిరంగ సభకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. జాతీయ జనగణనలో ఓబీసీ కుల గణనను చేర్చాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన బహిరంగ సభకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సంఘీభావాన్ని తెలిపారు. బీసీల జనాభాకు అనుగుణంగా విద్య, ఉద్యోగాలు, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ పథకాల్లో తగిన వాటా కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీసీల వాస్తవ జనాభా లెక్కలు తేలితేనే జనాభా ప్రాతిపదికన వారికి అందాల్సిన హక్కులు, సంక్షేమ ఫలాలు, అవకాశాలను సమర్థవంతంగా అమలు చేయగలరని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో కుల గణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు బీసీలు, కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్ డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు సభకు తరలివెళ్లడం ద్వారా బీసీ కుల గణన డిమాండ్‌కు తమ మద్దతును ప్రకటించారు. బీసీల హక్కుల సాధన కోసం భవిష్యత్‌లో చేపట్టే కార్యక్రమాల్లోనూ ఐక్యంగా పాల్గొంటామని నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి బయలుదేరిన నాయకులు డివిజన్ అధ్యక్షులు ధనుంజయ, టీ. ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, కాశి గారి యాదగిరి నేత, దత్తు నేత, బాస శ్రీనివాస్ నేత, పున్న శ్రీనివాస్ నేత, కల్లెం లక్ష్మారెడ్డి, దొంత రాజు నేత, కోట పవన్ కుమార్ నేత, మామిడి శెట్టి శ్రీనివాస్ నేత, జగదీష్, బోనకుర్తి రాము నేత, కృష్ణ, యాంజల శేఖర్ నేత, మహిళలు తదితరులు పాల్గొన్నారు



## బీసీ భారీ బహిరంగ సభకు తరలిన పెద్దగోల్కొండ కాంగ్రెస్ నాయకులు

**ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లిన పార్టీ శ్రేణులు**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బీసీ కుల గణన డిమాండ్‌తో నిర్వహించిన భారీ బహిరంగ సభకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్దగోల్కొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. జాతీయ జనగణనలో బీసీ కుల గణనను చేర్చాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బీసీల జనాభాకు అనుగుణంగా విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమ కార్యక్రమాల్లో తగిన వాటా కల్పించాలనే డిమాండ్‌కు మద్దతుగా నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీసీ కుల గణన ద్వారా దేశంలో బీసీల వాస్తవ జనాభా వివరాలు స్పష్టమవుతాయని, జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలు, సంక్షేమ ఫలాలు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బీసీల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా పెద్ద సంఖ్యలో తరలివచ్చామని తెలిపారు. ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ పిలుపు మేరకు పెద్దగోల్కొండ నుంచి ప్రత్యేకంగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు సభలో పాల్గొని బీసీ కుల గణనకు తమ సంఘీభావాన్ని తెలిపారు. బీసీల హక్కుల కోసం భవిష్యత్‌లో చేపట్టే కార్యక్రమాల్లోనూ ఐక్యంగా పాల్గొంటామని నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

## నెక్నాంపూర్‌లో అనాథ వృద్ధురాలి అనుమానాస్పద మృతి



**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** నెక్నాంపూర్ పరిధిలోని కోహినూర్ కాలనీలో తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ మృతి చెందిన దాదాపు 70 నుండి 75 ఏళ్ల వయస్సు కలిగిన అపరిచిత వృద్ధురాలి మృతదేహానికి సంబంధించిన వివరాల కోసం నార్సింగి పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. గత సెప్టెంబర్ 29న కోహినూర్ కాలనీలోని ఒక గుడిసెలో వృద్ధురాలు ప్రాణాపాయ స్థితిలో పడి ఉందన్న డయల్ 100 సమాచారంతో స్పందించిన నార్సింగి పెట్రోలింగ్ కానిస్టేబుళ్లు జ్వాలా వాసు, కె శ్రీనివాస్ స్థానికులు బి పద్మారావు, సయ్యద్ ఇమ్రాన్ సహాయంతో వెంటనే ఆమెను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతూ సదరు వృద్ధురాలు అక్టోబర్ 1న మృతి చెందగా, నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ప్రస్తుతం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీలో భద్రపరిచామని, మృతురాలి ఆచూకీ లేదా బంధువుల వివరాలు తెలిసిన వారు వెంటనే నార్సింగి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ 8712663110, కానిస్టేబుల్ జ్వాలా వాసు 8712510193, లేదా స్టేషన్ డెస్క్ 8712663119 నంబర్లలో సంప్రదించాలని అధికారులు కోరారు.



# సూరారం అంగన్‌వాడీల్లో ఏం జరుగుతోంది..?

- పిల్లల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేస్తున్నారా?
- పౌష్టికాహారం పేరుతో నాణ్యత లేని ఆహారం ఇస్తున్నారా?
- తల్లిదండ్రుల ప్రశ్నలకు సమాధానం చెప్పేదెవరు?
- పౌష్టికాహారం పంపిణీలో పారదర్శకతపై నిలువెత్తు ప్రశ్నలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై ప్రస్తుతం చర్చ మొదలైంది. చిన్నారులకు పౌష్టికాహారం అందించాల్సిన కేంద్రాల్లో గుడ్ల నాణ్యత, సరఫరా, నిల్వ, పంపిణీ విధానంపై తల్లిదండ్రులు ప్రశ్నలు లేవనెత్తుతున్నట్లు సమాచారం. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. నిబంధనల ప్రకారం గుడ్లు, పాలు, ఇతర పోషకాహార పదార్థాలు నాణ్యతతో అందేలా అధికారులు పర్యవేక్షించాలి.

**గుడ్లు వస్తున్నాయా..? నాణ్యత ఎలా ఉంది..?**

సూరారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న గుడ్ల నాణ్యత, సరఫరా తేదీ, నిల్వ విధానం, పంపిణీ రికార్డులను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గుడ్ల నాణ్యతపై ప్రశ్నలు తలెత్తిన సందర్భాలు వెలుగులోకి వచ్చాయి.

**రికార్డుల్లో ఒకటి.. క్షేత్రస్థాయిలో మరొకటా?**

కేంద్రాల్లో నమోదైన పిల్లల సంఖ్య, రోజువారీ హాజరు, వచ్చిన గుడ్ల సంఖ్య, పంపిణీ చేసిన గుడ్ల వివరాలను స్టాక్ రిజిస్టర్‌తో సరిపోల్చి చూడాల్సిన అవసరం ఉంది. అలాగే మెనూ ప్రకారం పిల్లలకు అందాల్సిన ఆహారం వాస్తవంగా అందుతోందా లేదా అన్నది కూడా పరిశీలించాలి. అధికారుల తనిఖీతోనే స్పష్టత సూరారం అంగన్‌వాడీ కేంద్రాల్లో సీడీపీవో, సూపర్‌వైజర్ స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, గుడ్ల స్టాక్, నాణ్యత, హాజరు రిజిస్టర్, పంపిణీ రికార్డులు పరిశీలిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. చిన్నారుల పౌష్టికాహారం విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు స్పందించి, తల్లిదండ్రుల అనుమానాలకు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.



# వెలగని వీధి దీపాలు...

## మునుగోడులో ప్రజలకు తప్పని తిప్పలు!



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు పంచాయతీ పరిధిలోని 1వ వార్డు ప్రధాన రహదారిలో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం వారం రోజులుగా రాత్రి సమయంలో వీధులన్నీ చీకటిమయంగా మారుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రధాన రహదారి గుండా ప్రయాణించాలంటే వాహనదారులు, బాటసారులు భయాందోళనకు గురవుతున్నారు. చీకటిని ఆసరాగా చేసుకుని తేళ్లు, పాములు వంటి విషపురుగులు ఇళ్లల్లోకి వస్తుండటంతో చిన్నారులు, వృద్ధులు భయంతో అల్లాడిపోతున్నారు. చీకటి కారణంగా రహదారిపై గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్యపై అధికారులకు , ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఎటువంటి స్పందనా లేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి, 1వ వార్డులో, ప్రధాన రహదారిలో నిలిచిపోయిన వీధి దీపాలను పునరుద్ధరించి, ప్రజలకు రక్షణ కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# బీసీ సింహ గర్జనకు మణికొండ కాంగ్రెస్ నాయకులు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బీసీ సమాజ హక్కులు, అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం శంషాబాద్‌లో నిర్వహించిన బీసీ సింహ గర్జన కార్యక్రమానికి నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. బీసీ సమాజానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు విద్య, ఉపాధి, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర రంగాల్లో తగిన అవకాశాలు కల్పించేలా ప్రభుత్వాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బీసీ సమాజ సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు, జనాభా ప్రాతిపదికన హక్కులు, అవకాశాలు కల్పించాలన్నారు. బీసీల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీసీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు, సామాజిక న్యాయం సాధించేందుకు భవిష్యత్‌లో నిర్వహించే కార్యక్రమాల్లోనూ తమ వంతు పాత్ర పోషిస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మి శ్రీ, ఏర్పుల కుమార్, మణికొండ డివిజన్ అధ్యక్షులు శ్రీరాములు, శివగంగ, శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాముల పాత్ర జీవవైవిధ్య పరిరక్షణకు కీలకంమే

## మూఢనమ్మకాలతో పాములను చంపొద్దు: క్యూరేటర్ జై.వసంత



**హైదరాబాద్ : ( క్రైమ్ మిర్రర్ ):** నగరంలోని నెహ్రూ జూలాజికల్ పార్క్ లో 72వ వన్యప్రాణి వారోత్సవాల ఆసక్తికరంగా కొనసాగాయి. జూలోని సరిస్పృపాల జగత్తు యాంఫీ థియేటర్‌లో పాముల పై అవగాహన, ప్రదర్శన తో పాటు ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ నిర్వహించారు. జెడ్ఈఓ సి.హెచ్. దీపక్ తరుణ్ జీవవైవిధ్యంలో పాముల పాత్ర వివరించారు. సర్పజాతి వాస్తవాలు, వాటిపై అపోహల ఆయన నివృత్తం చేశారు. పాములలో విషపూరితమైనవి, విషరహితమైనవి రెండు రకాలు ఉంటాయని ప్రత్యక్షంగా చూపించి సందర్శకులను ఆకట్టుకున్నారు. విషపూరిత పాములలో రాజనాగు, కళ్లజోడు నాగు, వైపర్లు, కట్లపాములు కాగా, ప్రకృతిలో చాలా పాములు విషరహితమైనవి కావడంతో పాటు రైతులకు స్నేహితులుగా చెప్పారు. వాటిలో ఎలుకల పాము (రాట్ స్నేక్), ఇసుక బొద్దింక (శాండ్ బోవా), పచ్చ తీగ పాము (గ్రీన్ వైన్ స్నేక్) వంటి పాములు ఎలుకలు, బల్లులు, కప్పలు, కీటకాలు, చిన్న క్షీరదాలను ఆహారంగా తీసుకొని రైతులకు ఇటువంటికంగా మేలు చేస్తాయని వివరించారు. సుమారు 5000 మంది సందర్శకులు స్నేక్ ఎవర్నెస్ ప్రోగ్రాం లో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ జంతు ప్రదర్శనశాల క్యూరేటర్ జె. వసంత, ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ ప్రకృతిలోని ప్రతి జీవి జీవవైవిధ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రకృతిలో పాములు కూడా చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, అయితే అనేక అపోహలు, మూఢనమ్మకాలు, తప్పుడు విశ్వాసాలే వాటిని చంపడానికి ప్రధాన కారణమని ఆమె తెలిపారు. పాము కాటు గురైన వెంటనే తీసుకోవలసిన ముందుజాగ్రత్త చర్యలను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్– 3 బి. లక్ష్మణ్, ఎఫ్ఎస్ఓ కె. వెంకట రావు, పిఆర్ఓ హెచ్.ఎం. హనీఫుల్లా తదితరులు పాల్గొన్నారు .


## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**


## ‘ఓబీసీ సింహగర్జన’ లో డిసిసి అధ్యక్షులు చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ – గొల్లపల్లి రోడ్డులో ఓబీసీ చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘ఓబీసీ సింహగర్జన’ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఓబీసీ వర్గాల హక్కుల సాధన, రాజకీయ ప్రాధాన్యం మరియు వారి సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఓబీసీ కుల సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సింహ గర్జన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, ఏఐపిసి చైర్మన్ మధు యాష్కీ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ సలహాదారులు హనుమంత్ రావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు పాల్గొన్నారు. నాయకుల ఉత్సాహభరిత ప్రసంగాలు పార్టీ శ్రేణుల్లో మరియు ఓబీసీ వర్గాల్లో నూతన జోరును, ఆత్మస్థైర్యాన్ని నింపాయి. ఈ భారీ బహిరంగ సభ విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించిన నియోజకవర్గ ఇంచార్జీలు, వివిధ మండలాల మరియు డివిజన్ల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు ప్రతి ఒక్క కార్యకర్తకు రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బడుగు, బలహీన వర్గాల, ఓబీసీల వెన్నంటే ఉంటుందని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# వెల్దండలో చురుగ్గా విద్యుత్ పనులు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** వెల్దండ మండల కేంద్రంలో విద్యుత్ సంబంధిత పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. గ్రామంలో ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు పుల్లయ్య, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అశోక్ సింఘాల్ జన్మ శతాబ్ది ఉత్సవాలు

## వైదిక వారసత్వాన్ని పరిరక్షించడం, సామాజిక సామరస్యాన్ని పెంపొందించడంలో అశోక్ సింఘాల్ ది కీలక పాత్ర : చంపత్ రాయి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** హిందూ ధర్మ పరిరక్షణ కోసం జీవితాంతం పరితపించిన విశ్వహిందూ పరిషత్ మాజీ అంతర్జాతీయ అధ్యక్షులు అశోక్ సింఘాల్ జన్మ శతాబ్ది ఉత్సవాలు జిల్లెలగూడలో ఘనంగా నిర్వహించారు. అశోక్ సింఘాల్ జన్మ శతాబ్ది ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉప ప్రధాని ముప్పవరపు వెంకయ్య నాయుడు, ప్రధాన వక్తగా విశ్వహిందూ పరిషత్ కేంద్ర ఉపాధ్యక్షులు చంపత్ రాయి హాజరై అశోక్ సింఘాల్ జీవిత విశేషాలు, హిందూ సమాజాని జాగృతం చేయడంలో, రామ జన్మభూమి కార్యక్రమంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా చంపత్ రాయ్ ప్రసంగిస్తూ రామజన్మభూమి ఉద్యమాన్ని, వైదిక వారసత్వాన్ని పరిరక్షించడం, సామాజిక సామరస్యాన్ని పెంపొందించడం వంటి లక్ష్యాలతో దేశవ్యాప్తంగా ప్రజలను సమీకరించేందుకు అశోక్ సింఘాల్ 'రామజన్మభూమి ఉద్యమాన్ని' ఒక ముఖ్యమైన మాధ్యమంగా ఉపయోగించుకున్నారని గుర్తు చేస్తూ, వివిధ సాధువుల సంప్రదాయాలను ఒకే వేదికపైకి తీసుకురావడానికి, హిందూ సమాజంలోని ప్రధాన సమస్యలకు పరిష్కారాలు కనుగొనడానికి సింఘాల్ తీవ్రంగా కృషి చేశారని, రామజన్మభూమి ఉద్యమ రోజుల నుంచి సింఘాల్ కుటుంబంతో తనకు ఉన్న సన్నిహిత బంధాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. సిక్కులు, బౌద్ధులు సనాతన హిందూ సమాజంలో భాగమని అశోక్ సింఘాల్ తెలిపారని, బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో సింఘాల్ డిగ్రీ చదువుతున్నప్పుడు జరిగిన ఒక సంఘటనను ఆయన వివరించారు. "సింఘాల్ మైనింగ్, మెటలర్జీ చదువుతున్న సమయంలో ఒకరోజు, తాను భారతీయ గ్రంథాలను కొలిమిలో ఇంధనంగా వాడుతున్నట్లు సింఘాల్‌కు కల వచ్చింది. ఆ తర్వాత, ఆయన తన చదువును వదిలిపెట్టి, హిందూ మత కార్యకలాపాలకు పూర్తిగా అంకితమయ్యారని ఆయన అన్నారు. భారతదేశంలోని మూడు లక్షల గ్రామాలలో అవగాహన కల్పించి, ప్రజలను సమీకరించడానికి సింఘాల్ రామ జన్మభూమి ఉద్యమాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకున్నారు. ఇది దేశంలో అపూర్వమైన ప్రజా సమీకరణ అని రాయ్ అన్నారు. వివిధ వర్గాలకు చెందిన అనేక మంది సాధువులను, మత నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన సింఘాల్, సామాజిక సామరస్యాన్ని బలోపేతం చేయడానికి కృషి చేశారు. తాను మత, రాజకీయ నాయకులను రామజన్మభూమి ఉద్యమంలోకి తీసుకురావడానికి ప్రయత్నించానని ఆయన అన్నారు. 1989 నవంబర్ 9న అయోధ్యలో బీహార్‌కు చెందిన షెడ్యూల్డ్ కుల కార్యకర్త కామేశ్వర్ చౌపాల్ నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో సింఘాల్ కీలక పాత్ర పోషించరని చంపత్ రాయ్ గుర్తుచేసుకున్నారు. హిందువులను, బౌద్ధులను ఒకే గొడుగు కిందకు తీసుకురావడానికి సింఘాల్ తీవ్రంగా కృషి చేశారు. సింఘాల్ ఆహ్వానం మేరకు, టిబెటన్ ఆధ్యాత్మిక నాయకుడు దలైలామా 2001లో అలహాబాద్‌లో జరిగిన కుంభమేళాకు హాజరయ్యారు. అక్కడ, కంచి కామకోటి పీఠానికి చెందిన శంకరాచార్యులు మరియు ఇతర సన్యాసులు దలైలామాతో కలిసి కూర్చుని హిందూ ఐక్యతపై ఒక సంయుక్త ప్రకటనను జారీ చేశారని రాయ్ గుర్తుచేసుకున్నారు. హిందువులు, సిక్కులు, బౌద్ధులు సనాతన హిందూ మతంలో భాగమని, హిందూ సమాజం నుండి సామాజిక వివక్ష, అంటరానితనం నిర్మూలించాలనేది తన దృఢ విశ్వాసమని చంపత్ రాయ్ అన్నారు.



# ఘనంగా పట్లోళ్ల ఇంద్రారెడ్డి 72వ జయంతి వేడుకలు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** స్వర్గీయ మాజీ మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి 72వ జయంతి వేడుకలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని డైరీ ఫారమ్ చౌరస్తా సమీపంలోని ఐబీ ఫంక్షన్ హాల్ వద్ద ఘనంగా నిర్వహించారు. వివిధ డివిజన్లకు చెందిన నాయకులు, ఇంద్రన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఇంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి ప్రజా జీవితాన్ని, రాజేంద్రనగర్ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషిని నాయకులు, అభిమానులు గుర్తు చేసుకున్నారు. సర్కిల్ అధ్యక్షుడు కోలన్ సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇంద్రారెడ్డి రాజేంద్రనగర్ గడ్డకు చేసిన అనేక సేవలను స్మరించుకున్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు ఆయన చేసిన కృషి, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని నాయకులు పేర్కొన్నారు. ఇంద్రారెడ్డి భౌతికంగా లేకపోయినా ఆయన ఆశయాలు, ప్రజా సేవా స్ఫూర్తి తమకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఆయనను అభిమానించే ప్రతి ఒక్కరూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, రమేష్ ముదిరాజ్, జాలిగం చిత్తారి, పోయిల జీవన్‌దాస్, మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్, ఎడ్లకాడి సూర్యం, నోముల రాము యాదవ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు రఘు యాదవ్, ధర్మారెడ్డి, వీర్లపల్లి నవీన్, పచ్చ శ్రీనివాస్, ఉమారెడ్డి, వెంకటరెడ్డి, ఆనంద్‌రెడ్డి, వాసు, కొంపల్లి జగదీష్ నేత, చిరంజీవి, కొత్త రాజశేఖర్‌రెడ్డి, నయీమ్, జహీరుద్దీన్, మల్లికార్జున్, సునీల్, సుమన్, అనిల్, జనార్దన్, కమల్, రమేష్, గిరి, పంబాల రాజు, అరుణరెడ్డితో పాటు వివిధ డివిజన్ల నాయకులు, ఇంద్రన్న అభిమానులు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం

### మాజీ హోంశాఖ, విద్యాశాఖ మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళులు




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మాజీ హోంశాఖ, విద్యాశాఖ మంత్రివర్యులు స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా బుర్కుంట సతీష్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి ప్రజా సేవలను స్మరించుకుంటూ ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రజలతో మమేకమై, వారి కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వామిగా నిలిచిన మహానేత ఇంద్రారెడ్డి అని బుర్కుంట సతీష్ పేర్కొన్నారు. ప్రజలు ఏ సమస్యతో తనను ఆశ్రయించినా వారి ఆపదను తన ఆపదగా భావించి ముందుండి అండగా నిలిచిన ప్రజా నాయకుడిగా ఆయన సేవలను కొనియాడారు. అలాంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం తమ నియోజకవర్గానికే కాకుండా యావత్ రాష్ట్రానికి, దేశానికి తీరని లోటని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజల సంక్షేమం కోసం ఇంద్రారెడ్డి చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ఇంద్రారెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన చేసిన సేవలు, ప్రజలతో ఆయనకున్న అనుబంధం, ఆయన చూపిన మార్గం ఎప్పటికీ ప్రజల మదిలో నిలిచిపోతాయని తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజల హృదయాల్లో ఇంద్రారెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ సందర్భంగా జోహార్ ఇంద్రన్న.. జోహార్ ఇంద్రన్న అంటూ ఘన నివాళులు అర్పించారు.

## డిజెఎఫ్ సైనికుడు జోగ్యల్ల రాజుకు జన్మదిన శుభాకాంక్షలు

### ముక్కగల్ల యాదన్న డిజెఎఫ్ జిల్లా కార్యదర్శి

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 04:** ఆందోల్ మండలం జోగిపేట పట్టణానికి చెందిన మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగ్యల్ల రాజు జన్మదినం సందర్భంగా పలువురు జర్నలిస్టులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముక్కగల్ల యాదన్న డిజెఎఫ్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. రాజు మరెన్నో జన్మదిన వేడుకలు కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రజల గొంతుకగా నిలవడంలో ఆయన మరింత ముందుకు సాగాలని ఆయన కోరుకున్నారు. ప్రజా సమస్యలపై అనుక్షణం స్పందిస్తూ, ప్రజలకు ఉపయోగపడే వార్తలను సేకరించి సమాజ సేవలో మరింత చురుకుగా పనిచేయాలని యాదన్న ఆకాంక్షించారు. రాజు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని కోరుకుంటూ ఆప్తమిత్రులు, జర్నలిస్టు మిత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రముఖ సంఘ సేవకులు ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రామన్న అండ

## ముగ్గురు మృతుల కుటుంబాలకు పరామర్శ.. రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (అమనగల్లు):** ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రముఖ సంఘ సేవకుడు, రాష్ట్ర ఆర్యవైశ్య నాయకుడు పాపిశెట్టి రామన్న అండగా నిలిచారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన ప్రముఖ కరాటే మాస్టర్ చింతల జగదీష్ గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను రామన్న పరామర్శించి ఓదార్చారు. జగదీష్ మాస్టర్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఆయన కరాటే రంగానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎంతోమందికి కరాటే శిక్షణ అందించడంతో పాటు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణపై అవగాహన కల్పించిన జగదీష్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన మృతి కరాటే రంగానికి, శిష్యులకు, స్థానిక ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన దుబ్బ వెంకటయ్య కుటుంబాన్ని రామన్న పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించడంతో పాటు మృతుడి భార్య దుబ్బ పద్మకు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన దుబ్బల బాలయ్య కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలకు తన వంతు సహాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. రామన్న అందించిన సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాల్లో శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ , దార్ల చిత్తరంజన్ దాస్ రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీనునాయక్ భాస్కర్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ దుబ్బల రాజీవ్, ఒగ్గు వెంకటయ్య, అరవింద్, విఠాయిపల్లి రమేష్, గాదె సందీప్, నాగేంద్రసింగ్, రవి రాథోడ్, వార్డు సభ్యులు పప్పు భరత్, అనుమల సాయికుమార్ యాదవ్, రామన్న మిత్రమండలి సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజాపూర్ పాఠశాల భవనానికి శంకుస్థాపన

### రూ.54 లక్షలతో నాలుగు గదుల నిర్మాణం.. 21 గుంటల స్థలం కేటాయింపు



**క్రైమ్ మిర్రర్, ఆదిబాట్ల, యంజాల్ :** ఇంజాపూర్ మండల ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని పాఠశాల భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఇంజాపూర్ ప్రాథమిక పాఠశాల పీఎం శ్రీ పథకం కింద ఎంపిక కావడంతో భవన నిర్మాణానికి రూ.54 లక్షలు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే రంగారెడ్డి చొరవతో ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి కేటాయిస్తూ సీసీఎల్ఏ కమిషనర్ ప్రొసీడింగ్స్ జారీ చేశారు. రంగారెడ్డి జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద కేవలం మణికొండ, ఇంజాపూర్ పాఠశాలలు మాత్రమే ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాలకు అవసరమైన ప్రహరీ గోడ, అదనపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణానికి కూడా నిధులు కేటాయించేలా కలెక్టర్‌ను ఆదేశిస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు**

అనంతరం జీహెచ్ఎంసీ తొర్రూర్ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్, బాలాజీనగర్ కాలనీ, ఆపిల్ కాలనీ, సాయినాథ్ కాలనీ, శ్రీరంగపురం, పోచమ్మ బస్తీలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జగదీష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఎస్ఎల్‌సీ చైర్మన్ సంరెడ్డి ధనలక్ష్మి, ఈడబ్ల్యూఐడీసీ వెంకటేష్, సాంకేత్, డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, డీఈ బిక్షపతి, ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ మొహమ్మద్ ఆసిఫ్ అలీ, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కోషిక ఐలయ్య, కొత్త కుర్మ సత్తయ్య, మాజీ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, బొక్క వంశీధర్ రెడ్డి, యాదగిరి, నాయిని చెన్నారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులను ప్రోత్సహించాలి

### సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా క్యారమ్స్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఏకాగ్రత క్రమశిక్షణ పట్టుదల సమయస్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ నిరంతరం సాధనతో ముందుకు సాగాలని సూచించారు. ఇలాంటి టోర్నమెంట్లు క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా క్రీడారంగం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీ ఆఫీసర్స్ క్లబ్ కార్యదర్శి మోతుకూరి నాగేశ్వరరావు సంయుక్త కార్యదర్శి గంగిశెట్టి వెంకటేశం అసోసియేషన్ సభ్యులు పాలకుర్తి నాగేశ్వరరావు హుస్సేన్ అల్లే సాయి రాజి క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఓబీసీ సింహగర్జన మహాసభకు శంకర్‌పల్లి నుంచి భారీ తరలింపు






**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంషాబాద్‌లోని గొల్లపల్లిలో నిర్వహించిన ఓబీసీ సింహగర్జన మహాసభకు శంకర్‌పల్లి నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. శంకర్‌పల్లి మున్సిపల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహాసభలో పాల్గొన్నారు. ఓబీసీల హక్కులు, సామాజిక న్యాయం, రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై చర్చించేందుకు నిర్వహించిన ఈ మహాసభకు శంకర్‌పల్లి ప్రాంతం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఓబీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం మరింత ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఓబీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు వారి అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శంకర్‌పల్లి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాసభలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడపతి చంద్రమౌళి మాట్లాడుతూ.. ఓబీసీల అభ్యున్నతి, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఓబీసీ సోదరులు, సోదరీమణులు తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శంషాబాద్ గొల్లపల్లిలో నిర్వహించిన ఓబీసీ సింహగర్జన మహాసభకు శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, రంగారెడ్డి జిల్లా డిసిసి వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి గోపులారం సర్పంచ్, గోకులం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, శంకర్పల్లి మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు పర్వేద సర్పంచ్ , సురేందర్ గౌడ్, శంకర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి, శంకర్పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడపతే చంద్రమౌళి, పొద్దుటూరు సర్పంచ్, పిల్లి గుండ్ల సర్పంచ్ కాంత్ రెడ్డి, టంగుటూరు సర్పంచ్, గోపులారం సర్పంచ్, సంకేపల్లి సర్పంచ్, ఏర్వగూడ సర్పంచ్,మున్సిపల్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ మాజీ డైరెక్టర్లు, శంకర్పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు పాల్గొని సభను పెద్ద ఎత్తున విజయవంతం చేశారు. కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సోసైటీ నుంచి ముగ్గురు శాశ్వతంగా తొలిగింపు

**314 మంది సభ్యులను తొలిగించే కుట్రకు ఆజ్యంపోస్తున్నారు.**

**సంఘం పై తప్పుడు ఆరోపణల పై న్యాయపోరాటం చేస్తా**

**చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక అధ్యక్షుడు మహ్మద్ ఖాసిం.**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** చెరువుమాధారం మత్స్య సోసైటీ సంఘం వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యులను సంఘం నుంచి శాశ్వతంగా తొలిగిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు మహ్మద్ భాసిం పేర్కొన్నారు. ఆదివారం సంఘం డైరెక్టర్లతో కలిసి విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఇటీవల సంఘం పై, తన వ్యక్తిగతంగా అసత్య ఆరోపణలు చేసి తన ప్రతిష్ట ను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కోట్యా నాయక్ తన వ్యక్తిగత స్వాలభం కోసం తప్పుడు . ప్రచారం చేస్తున్నారని అన్నారు. చెరువు శిఖం కంటే ఎక్కువ గా 314 మంది సభ్యులు ఉన్నారని వారిని తొలిగించాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయటం సబబు కాదన్నారు. సోసైటీ ని నమ్ముకుని జీవించే వారి పొట్ట కొట్టటం ఎంత వరకు సబబు అన్నారు.. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించారని...ఎన్నికలలో తమ పాలకవర్గం ఎన్నికైనట్లు తెలిపారు. పాలకవర్గం ను రద్దు చేయాలని కోరటం అవగాహన రాహిత్యం అన్నారు. చేపల వేట విషయంలో పాలకవర్గం ఎక్కడా కూడ అవకతవకలకు పాల్పడలేదన్నారు. సభ్యుల నుంచి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు వసూలు చేశారని ఆరోపణలు చేయటం సిగ్గుచేటు అన్నారు. కొత్త సభ్యుల చేర్చుకున్నది తాను అధ్యక్షుడుగా ఉన్న సమయం కాదన్నారు. నా కుటుంబం పై వ్యక్తిగత ఆరోపణలు చేయటంను తీవ్రంగా ఖండిస్తూ వారి పై పరువు నష్టం దావా వేయనున్నట్లు తెలిపారు. సోసైటీ కి విరుద్ధంగా వ్యహరిస్తూ... తీవ్ర నష్టం చేస్తున్న పాల్తీయా కోట్యా, తేజావత్ శ్రీను, యడవల్లి సైదులు లను సంఘం నుంచి శాశ్వతంగా తొలిగించాలని సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా వీరి పై న్యాయ పోరాటం చేస్తామన్నారు. 314 మంది మత్స్యకారుల జీవితాలతో ఆడుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో సోసైటీ ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, డైరెక్టర్స్ బోయిన బలరాం, బీ.శేషయ్య, యం.కోటేశ్వరరావు, కె.తిరపయ్య లు ఉన్నారు.

# కష్టమైన దశ దాటేశారు.. ఎస్‌ఎల్‌బీసీ పనుల్లో ఇక దూకుడే!

**ఎస్‌ఎల్‌బీసీ పనుల్లో కీలక ముందడుగు**

**క్లిష్టమైన షియర్ జోన్‌ను అధిగమించిన కార్మికులు**

**సొరంగం పనులు 79 శాతం పూర్తి**

**ఐదు నెలల్లో 700 మీటర్ల తవ్వకాలు**

**2028 జూన్ నాటికి నీటి విడుదల లక్ష్యం**



ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనుల్లో కీలక ముందడుగు పడింది. తవ్వకాలకు తీవ్ర ఆటంకంగా మారిన క్లిష్టమైన భౌగోళిక ప్రాంతాన్ని అధిగమించారు. దీంతో పనుల వేగం పెంచేందుకు మార్గం సుగమమైంది. అదనపు యంత్రాలను అందుబాటులోకి తెచ్చి పనులను మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2028 జూన్ నాటికి సొరంగం ద్వారా నీటిని అందించడమే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మూడు జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంత్రి ఆదివారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఎస్‌ఎల్‌బీసీ సహా కీలక సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సొరంగం పూర్తయితే కరవు పీడిత ప్రాంతాలకు 30 టీఎంసీలకు పైగా నీరు అందనుంది. సొరంగం మొత్తం పొడవు 43.968 కిలోమీటర్లు కాగా, ఇప్పటివరకు 79 శాతం పనులు పూర్తయ్యాయి. ఇంకా 9.1 కిలోమీటర్ల మేర తవ్వకాలు చేపట్టాల్సి ఉంది. గత ఐదు, ఆరు నెలల్లో ఇన్‌లెట్, ఔట్‌లెట్ మార్గాల్లో కలిపి సుమారు 700 మీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. అత్యంత క్లిష్టమైన షియర్ జోన్‌ను దాటడం ఈ పురోగతిలో కీలకమని మంత్రి పేర్కొన్నారు. సొరంగం తవ్వకాల సమయంలో గతేడాది ఫిబ్రవరిలో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుతం భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. బలహీనమైన భూభాగం, రాళ్లు విరిగిపడే ప్రమాదాలున్న చోట ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేశారు. 140 మిల్లీమీటర్ల మందం కలిగిన పైపులతో రక్షణ కవచం ఏర్పాటు చేసి తవ్వకాలు కొనసాగిస్తున్నారు.ప్రస్తుతం రోజుకు సగటున ఏడు నుంచి ఏడున్నర మీటర్ల మేర తవ్వకాలు జరుగుతున్నాయి. ఔట్‌లెట్ వద్ద మూడు చేతుల డ్రిల్లింగ్ యంత్రం పనిచేస్తుండగా, అక్టోబరులో ఇన్‌లెట్ వద్ద మరో యంత్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. జర్మనీ నుంచి తెప్పిస్తున్న ప్రత్యేక రైలు ఈ నెలాఖరుకు చేరుకోనుంది. దీంతో సొరంగం లోపల తవ్విన మట్టిని, రాళ్లను వేగంగా బయటకు తరలించే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం ఒక విడత తవ్వకాల పనులు పూర్తి కావడానికి 20 నుంచి 24 గంటలు పడుతోంది. కొత్త యంత్రాలు, మెరుగైన రవాణా సదుపాయాలతో ఈ సమయాన్ని పది గంటలకు తగ్గించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అక్టోబరు చివరి నుంచి పనుల్లో మరింత వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా, నిర్ణీత గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

# కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటి ప్లాన్‌లో భారీ మార్పు.. ఫ్లైఓవర్ల స్థానంలో ఒకే కారిడార్!

**కేబీఆర్ పార్క్ చుట్టూ మౌలిక సదుపాయాల ప్రణాళికలో మార్పు**

హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ నేషనల్ పార్క్ చుట్టూ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలనుకున్న హెచ్-సిటీ (హైదరాబాద్ క్రియేటివ్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్) ఇన్‌ఫ్రా ప్రాజెక్టులో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) కీలక మార్పులు చేసింది. గతంలో ప్రతిపాదించిన పలు ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల స్థానంలో ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని నిర్ణయించింది. పంజాగుట్ట-బంజారాహిల్స్ నుంచి జూబ్లీహిల్స్ వైపు రవాణా సౌకర్యాన్ని మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ కొత్త ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. ఈ సవరించిన ప్రతిపాదనకు జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. మెట్రోపాలిటన్ ఏరియా, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎలివేటెడ్ కారిడార్ కోసం కొత్త డిజైన్లు, వ్యయ అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను కమిటీ ఆదేశించింది. తాజా ప్రతిపాదన ప్రకారం, పంజాగుట్ట సమీపంలోని ఎన్‌ఎఫ్‌సీఎల్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ ప్రాంతం వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవున ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. దీని ద్వారా జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ-మాదాపూర్ ఐటీ కారిడార్ వైపు వాహనదారులు ఎలాంటి సిగ్నల్స్ లేకుండా వేగంగా ప్రయాణించేందుకు వీలు కలుగుతుంది. కేబీఆర్ పార్క్ చుట్టూ హెచ్-సిటీ ప్రాజెక్టులో ఇది ఒక ప్రధానమైన మార్పు. గతంలో పార్క్ చుట్టూ ఉన్న కీలక జంక్షన్ల వద్ద జీహెచ్‌ఎంసీ పలు స్టీల్ ఫ్లైఓవర్లు, డైరెక్షనల్ అండర్‌పాస్‌లను నిర్మించాలని ప్లాన్ చేసింది. ప్యాకేజీ I, II కింద అంచనా వ్యయం మొదట రూ. 826 కోట్లు కాగా, తర్వాత అది రూ. 1,090 కోట్లకు పెరిగింది.

## కొండా లక్ష్మణ్ బాపూజీ కుమార్తెకు
# ఎమ్మెల్సీ పదవి?

**గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా పవిత్రవాణి పేరు పరిశీలన**

**సిరిసిల్ల సభలో పద్మశాలి వర్గానికి ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ అడుగులు**



తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు ప్రాధాన్యం ఇస్తున్న రేవంత్ సర్కార్ నవంబర్‌లో ఖాళీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి ఖరారు చేసే యోచన తెలంగాణలో త్వరలో ఖాళీ కానున్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. తెలంగాణ ఉద్యమ పితామహుల్లో ఒకరైన కొండా లక్ష్మణ్ బాపూజీ కుమార్తె పవిత్రవాణి పేరును ఓ స్థానానికి పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఆమె, ప్రస్తుతం వైద్యవృత్తిలో ఉన్నారు. సిరిసిల్ల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఒక ఎమ్మెల్సీ సీటును పద్మశాలి వర్గానికి కేటాయిస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969 ఉద్యమ సమయంలో మంత్రి పదవికి రాజీనామా చేసిన తొలి నేతగా కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్రలో నిలిచారు. అయితే, రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యమకారుల కుటుంబాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటి నుంచీ ఆరోపిస్తున్నారు. సీఎం అయ్యాక ఆ దిశగా చర్యలు చేపట్టారు. ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా, శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనుమరాలిని మహిళా కమిషన్ సభ్యులుగా నియమించారు. ఈ క్రమంలోనే తాజాగా బాపూజీ కుమార్తెకు అవకాశం ఇవ్వాలనే ప్రతిపాదన వచ్చినట్లు సమాచారం.నవంబర్ 14న ఎమ్మెల్సీలు గోరటి వెంకన్న, బస్వరాజు సారయ్య, బొగ్గారపు దయానంద్‌ల పదవీకాలం ముగియనుంది. ఈ మూడు స్థానాల్లో ఒకదాన్ని పద్మశాలి వర్గానికి కేటాయించనున్నారు. పవిత్రవాణిని ఎంపిక చేయడం ద్వారా ఉద్యమ కుటుంబానికి గౌరవం కల్పించడంతో పాటు, బీసీలు, మహిళల్లో పార్టీకి సానుకూల వాతావరణం ఏర్పడుతుందని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది.అయితే, ఇదే సీటు కోసం పార్టీలోని ఇతర పద్మశాలి నేతలు కూడా గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, నల్గొండ డీసీసీ అధ్యక్షుడు కైలాష్ నేత వంటి వారి పేర్లు కూడా చర్చల్లో ఉన్నాయి. అన్ని సమీకరణాలను బేరీజు వేసుకుని సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ హైకమాండ్ తుది నిర్ణయం తీసుకోనుంది.

# సమంత ఇన్‌స్టా పోస్ట్ వైరల్.. సమాజం తీరుపై ఘాటు వ్యాఖ్యలు

**సామాజిక ద్వంద్వ నీతిపై సమంత ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్**

**“మనం ఇప్పటికైనా మారొచ్చు” అంటూ క్యాప్షన్ జోడింపు**

**సమాజంలో మహిళలపై ఉన్న ద్వంద్వ ప్రమాణాలపై చురకలు**

**నిజాన్ని మాట్లాడిన వారినే ప్రశ్నిస్తారంటూ పోస్ట్‌లో వ్యాఖ్య**



టాలీవుడ్ నటి సమంత సోషల్ మీడియా వేదికగా మరోసారి ఆలోచింపజేసే పోస్ట్ చేశారు. సమాజంలో పాతుకుపోయిన ద్వంద్వ నీతిని, పక్షపాత ధోరణిని ప్రశ్నిస్తూ ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న ఓ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ పోస్ట్‌కు సమంత “మనం ఇప్పటికైనా మారొచ్చు” అనే క్యాప్షన్‌ను జోడించి, సమాజంలో మార్పు రావాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆమె షేర్ చేసిన పోస్ట్‌లోని వాక్యాలు సమాజం తీరును సూటిగా ప్రశ్నించేలా ఉన్నాయి. “మనం వేశ్యలను నిందిస్తాం, కానీ వారి వద్దకు వెళ్లే కస్టమర్లను కాదు. ఒంటరి తల్లులను వేలెత్తి చూపిస్తాం, కానీ బాధ్యతలేని తండ్రులను ఏమీ అనం. అత్యాచార బాధితురాలిని ప్రశ్నిస్తాం, కానీ ఆ దారుణానికి పాల్పడిన వ్యక్తి గురించి మౌనంగా ఉంటాం. నిజాన్ని కప్పిపుచ్చిన వారిని వదిలేసి, ధైర్యంగా మాట్లాడిన వారిపైనే ప్రశ్నల వర్షం కురిపిస్తాం” వంటి పదునైన వ్యాఖ్యలు ఈ పోస్ట్‌లో ఉన్నాయి.సమంత కేవలం సినిమాలకు పరిమితం కాకుండా సామాజిక అంశాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా పంచుకుంటూ ఉంటారు. మహిళల సమస్యలు, మానసిక ఆరోగ్యం వంటి విషయాలపై తరచూ స్పందిస్తుంటారు. ఈ క్రమంలోనే ఆమె పెట్టిన తాజా పోస్ట్ నెట్టింట చర్చనీయాంశమైంది. సమాజంలోని లోపాలను ధైర్యంగా ఎత్తిచూపారని పలువురు నెటిజన్లు సమంతను ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు.

# ఖర్గే వ్యాఖ్యలు హాస్యాస్పదం..

## ఈవీఎం లను అనుమానిస్తే కాంగ్రెస్ ను అనుమానించినట్టే..

## బిజెపి నాయకులు పుప్పాల శ్రీనివాస్, మర్రిపెల్లి సత్యమ్..

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈవీఎం యంత్రాలను ఇకపై ఉపయోగించడానికి అనుమతించకూడదని ప్రజల విశ్వాసం,విశ్వసనీయతను మళ్లీ పునరుద్ధరించాలంటే బ్యాలెట్ పేపర్ ద్వారా జరిగే ఓటింగ్ విధానానికి తిరిగి వెళ్లాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బిజెపి సర్ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ లు విమర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1982లో ప్రధానమంత్రి గా ఇందిరాగాంధీ ఉన్న సమయంలో కేరళలోని పర్వూర్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో 50 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలను ప్రయోగాత్మకంగా వినియోగించారని 1983లో చట్టపరమైన అనుమతి కావాలని సుప్రీంకోర్టు ఆదేశించడంతో ఆపేశారని 1988లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం 61ఎూ లో చేర్చి చట్టబద్ధత కల్పించి 2004లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఈవీఎంలను అమలు చేశారని అన్నారు .2004 నుండి 2014 వరకు కేంద్రంలో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉందని అప్పుడు జరగని ఈవీఎంల ట్యాంపరింగ్ 2014 నుండి మాత్రమే జరిగిందా మల్లికార్జున ఖర్గే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈవీఎంలను అనుమానించడం కాంగ్రెస్ పార్టీ స్వయంకృతాపరాధం లాంటిదేనని అన్నారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటింగ్ విధానం మొదలైనప్పటి నుండి 2004 వరకు బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు జరిగాయని అలాంటప్పుడు 1967 నుండి నేటి వరకు తమిళనాడులో, 1977 నుండి పశ్చిమబెంగాల్లో, 1984 నుండి సిక్కిం లో, 1989 నుండి ఉత్తరప్రదేశ్లో, 1990 నుండి బీహార్ లో, 1995 నుండి గుజరాత్లో, 2000 సంవత్సరం నుండి ఒడిశాలో కాంగ్రెస్ పార్టీ ఎందుకు గెలవలేకపోయిందో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, నాలుగు చోట్ల ఓటర్ గా నమోదైన ప్రకాష్ రాజ్ లాంటి కుహానా మేధావులు సమాధానం చెప్పాలని అన్నారు.ప్రస్తుతం ఎన్నికల ప్రధాన కమిషనర్ గా




కొనసాగుతున్న జ్ఞానేష్ కుమార్ 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల తర్వాత ఏడాదికి 2025లో ముఖ్య ఎన్నికల అధికారిగా నియమితులయ్యారని అలాంటప్పుడు జ్ఞానేష్ కుమార్ ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఎదుర్కొంటున్న వరుస ఎన్నికల వైఫల్యాలను జీర్ణించుకోలేక నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎస్ఐఆర్ లో జరుగుతున్న ప్రక్షాళనలో ఏ ఒక్క ఓటరు తన ఓటును కోల్పోయానని దేశవ్యాప్తంగా ఎక్కడ కూడా ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్న విషయం కాంగ్రెస్ నాయకులు గుర్తెరగాలని అన్నారు. అసలైన ఓటు చోరీ, నామ్ చోరీ ,కుర్చీచోరికి పాల్పడింది కాంగ్రెస్ పార్టీయేనని 1947లో నెహ్రూ తొలి ప్రధాని కాకముందు రాజ్యాంగ పరిషత్ ద్వారా మాత్రమే ఎన్నుకోబడ్డారని భారత రాజ్యాంగ పరిషత్ లోని 15 ఓట్లకు రెండు ఓట్లు గైర్హాజరు కాగా 12 ఓట్లు సర్దార్ పటేల్ కు వస్తే ఒక్క ఓటు మాత్రమే నెహ్రూ వచ్చిందని అయినా దొడ్డిదారిన ప్రధానమంత్రి అయి ఓటు చోరీకి కుర్చీ చోరీకి పాల్పడ్డారని అంతేకాకుండా నెహ్రూ కూతురు ఫిరోజ్ ఖాన్ తో వివాహమైనప్పుడు హిందూ సాంప్రదాయం ప్రకారం భర్త కులం వర్తిస్తుంది కానీ ఇందిరా ప్రియదర్శిని చివర గాంధీ పేరు తగిలించుకొని నామ్ చోరీకి పాల్పడి నేటి ప్రియాంక కొడుకు పేరిట కూడా చివర గాంధీ అని తోక తగిలించుకుని నామ్ చోరీకి పాల్పడ్డారని అన్నారు.అంతేగాకుండా 1968 రాజీవ్ గాంధీని పెళ్లాడిన సోనియా 16 సంవత్సరాల వరకు భారత పౌరసత్వం తీసుకోలేదు కానీ 1980లో జరిగిన ఎన్నికల్లో ఓటర్ లిస్టులో తన పేరు నమోదు చేసుకుని ఓటేసి ఓట్ చోరీకి సోనియా గాంధీ పాల్పడి ఓటు చోరీకి పేటెంట్ హక్కుగా నెహ్రూ కుటుంబం నిలిచిందని అన్నారు.1971లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాయబరేలి నుండి రాజ్ నారాయణ పై పోటీ చేసి అక్రమ మార్గమున గెలిచిన ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని ఆమెను ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కాలరాసి రాత్రికి రాత్రే ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండానే పార్లమెంటును రద్దుచేసి దేశంలో అత్యవసర పరిస్థితి విధించి కుర్చీ చోరీకి పాల్పడిన నీచమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ చెప్పే సుద్దులు వినే పరిస్థితిలో భారత దేశ ప్రజలు లేరన్న విషయం తెలుసుకొని మసలుకోవాలని సూచించారు. 2004 నుండి దేశవ్యాప్తంగా ప్రతి శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎంలను మాత్రమే ఉపయోగిస్తున్నారన్న విషయం కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని గతంలో ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపరే ముద్దు అనే భావనతో కొంతమంది సుప్రీంకోర్టులో కేసు వేస్తే సుప్రీంకోర్టు కేసును కొట్టి వేసిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులకు తెలుసుకోవాలని అన్నారు.దేశంలో విచ్ఛిన్న రాజకీయా లకు స్వస్తి పలకాలని కాంగ్రెస్ పార్టీకి హితవు పలికారు. సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి కార్యాలయ కార్యదర్శి భర్తీ దివాకర్ సీనియర్ నాయకులు కస్తూరి సత్యం తదితరులు పాల్గొన్నారు..



## రాజేంద్రనగర్ ప్రజల గుండెల్లో ఇంద్రారెడ్డి కుటుంబం చిరస్థాయిగా నిలిచిపోతుంది..

### ఇంద్రారెడ్డికి ఘన నివాళులు..

గండిపేట(క్రైమ్ మిర్రర్): మాజీ హోంమంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి 72వ జయంతి వేడుకలను సీనియర్ బీఆర్ఎస్ నాయకులు సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం గగన్ పహాడ్ బస్తీలో ఘనంగా నిర్వహించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డితన తండ్రి ఇంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పలువురు పార్టీ నాయకులు,అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని ఇంద్రారెడ్డికి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...ఇంద్రారెడ్డిపై అభిమానంతో ఎందరో తమ కుటుంబానికి అండగా నిలుస్తున్నారని,వారి ఆదరాభిమానాలతోనే దశాబ్దాలుగా ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు.ఈ ప్రాంత ప్రజలను తమ కుటుంబం మరిచిపోదనీ అన్నారు.జయంతి వేడుకల్లో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి,ఎర్రోళ్ల యాదయ్య,సదాల వెంకట్ రెడ్డి,నోముల రాముయాదవ్, వల్లూరి నాగేష్,సిహెచ్ సతీష్ యాదవ్,కొంపల్లి జగదీష్ నేత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పట్లోళ్ల ఇంద్రారెడ్డి 72వ జయంతి వేడుకలు

### గండిపేట ఇంద్రారెడ్డి చౌరస్తా వద్ద మహానేతకు ఘన నివాళులు




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత, మాజీ హోంమంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి 72వ జయంతి వేడుకలను ఆదివారం గండిపేటలోని ఇంద్రారెడ్డి చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నార్సింగి సర్కిల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కే. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రారెడ్డి ప్రజలకు చేసిన సేవలను, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి, ప్రజలతో ఆయనకున్న అనుబంధం చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నార్సింగి సర్కిల్‌కు చెందిన ముఖ్య నాయకులు మైనార్టీ అధ్యక్షుడు షేక్ ముక్తార్ మాజీ సర్పంచ్ ముత్యాలు, ప్రభాకర్, మల్లేష్, ప్రశాంతి యాదవ్ ఎక్స్ కోపరేషన్ నెంబర్ , నరసింహ, నాగరాజు, శ్రీనివాస్, గణేష్ ముదిరాజ్, గణేష్ రెడ్డి, మహిపాల్, రాజు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్, సంతోష్, అరుణ, జైసింహ, జయమ్మ, రజినీకాంత్, గంగుల మహేందర్, రాజు, పరవేద నరసింహ, ఆసిఫ్, రాఘవేందర్ తదితరులు పాల్గొని మహానేతకు ఘనంగా నివాళులర్పించారు.



## చింతలమెట్ హస్తాల ఈరన్న ఆలయంలో ఘనంగా శ్రమదానం

### ఆలయ పరిసరాల పరిశుభ్రతకు భక్తులు, యువకుల సేవాభావం.. రేపు ప్రత్యేక అభిషేకం, పూజలు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** చింతలమెట్‌లోని శ్రీ హస్తాల ఈరన్న స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులు, స్థానిక యువకులు, నాయకులు కలిసి శ్రమదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ పరిసరాలను శుభ్రం చేసి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. శ్రమదానంలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాలను చక్కదిద్దారు. భక్తి భావంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమంలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ఘనంగా వంట వార్పు...**

శ్రమదాన కార్యక్రమం అనంతరం పాల్గొన్న సభ్యులంతా కలిసి ఆలయ ప్రాంగణంలో వంట వార్పు నిర్వహించారు. సహపంతి భోజనాల్లో భక్తులు, యువకులు, నాయకులు ఆత్మీయంగా పాల్గొని ఒకరితో ఒకరు సంతోషంగా గడిపారు. భక్తి, సేవా భావంతో నిర్వహించిన కార్యక్రమం స్థానికంగా ఆకట్టుకుంది.





**రేపు ప్రత్యేక అభిషేకం, పూజలు..**

శ్రమదాన కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు శ్రీ హస్తాల ఈరన్న స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో వై. శ్రీధర్, బొక్కా బాల్‌రెడ్డి, బాబురావు, వెంకటేష్, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సందీప్, మహేష్, శీను, కృష్ణగౌడ్, అమర్, వేణు, పవన్, నరేందర్, ఉపేందర్, మనోజ్, ప్రవీణ్, సాయి, శ్రీకాంత్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అన్నప్రసాద వితరణ

## మండువ భరద్వాజ్ జన్మదిన వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమం




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** దైవిక గుణాలతో సేవాభావాన్ని చాటుకునే దివ్యాంగులకు అన్నప్రసాదం అందించడం సనాతన ధర్మంలో పవిత్రమైన సేవగా భావిస్తారని మణికొండ మండువ ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం మానవ సేవే మాధవ సేవగా భావించే సంప్రదాయంలో భాగంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండువ భరద్వాజ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మణికొండ మండువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని శాంతినికేతన్ వికలాంగుల ఆశ్రమంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలో ఉంటున్న సుమారు 60 మంది మానసిక దివ్యాంగులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ట్రస్టీ మండువ మధుసూదన్ శర్మ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జన్మదిన వేడుకలను కేవలం వ్యక్తిగత కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, అవసరమైన వారికి చేయూతనిచ్చే విధంగా నిర్వహించడం ద్వారా మరింత సంతృప్తి లభిస్తుందని తెలిపారు. దివ్యాంగులకు అన్నప్రసాదం అందించడం ద్వారా వారితో కొంత సమయం గడపడం, వారి ఆనందంలో భాగస్వాములు కావడం తమకు సంతోషాన్ని కలిగించిందన్నారు. వివాహాలు, పుట్టినరోజులు, ఇతర శుభకార్యాల సందర్భంగా ఆశ్రమాలను సందర్శించి దివ్యాంగులకు, నిరాశ్రయులకు, అవసరమైన వారికి తమ వంతు సహాయం అందించాలని వారు సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములైతే అండ అవసరమైన వారికి మరింత భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని దివ్యాంగులతో కలిసి కుటుంబ సభ్యులు అన్నప్రసాదాన్ని అందించారు. సేవా కార్యక్రమం ద్వారా మానవత్వం, ఆప్యాయత, సేవాభావాన్ని చాటుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.